మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను

శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509



సంపుటి 10 | సంచిక 234 | కర్నూలు | బుధవారం సెప్టెంబర్ 24 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# ఆరోగ్యాంధ్రప్రదేశ్ మనందరి లక్ష్యం

**ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యం**
**ఏపీలో 98 శాతం ఆస్పత్రుల్లోనే ప్రసవాలు**
**సిజేరియన్ల నిరోధానికి తక్షణ చర్యలు**
**అసెంబ్లీలో వైద్యారోగ్యశాఖపై చర్చలో సిఎం చంద్రబాబు**

అమరావతి,సెప్టెంబర్23(శ్రీచక్ర) :ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి ఆకాంక్ష అని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మంగళవారం వైద్యా, ఆరోగ్య శాఖ పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 2026 నాటికి ఏపీలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారని వెల్లడించారు. 2047 నాటికి భారత్ జనాభా 162 కోట్లు దాటుతుందని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. 2047 నాటికి చైనా జనాభా 100 కోట్లే ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యమని సూచించారు. దక్షిణాదిలో జనాభా క్రమంగా తగ్గుతోందని చెప్పుకొచ్చారు. యూపీ, బిహార్ వల్లే జనాభా బ్యాలెన్స్ అవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గుతోందని తెలిపారు. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువ అని వివరించారు. డబళయ్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మనదగ్గరే ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఏపీలో ప్రస్తుతం 1.15 లక్షలమంది వైద్యులు ఉన్నారని వెల్లడించారు. భారతదేశంలో సగటు- జీవితకాలం 70 ఏళ్లు అని వివరించారు.మనదేశంలో ఇమ్యూనైజేషన్ 97 శాతమని చెప్పుకొచ్చారు. ఏపీలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు 42 శాతమేనని వివరించారు.ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించామని వెల్లడించారు. త్వరలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో 100 శాతం సాధిస్తామని ఉద్ఘాటించారు. గర్భిణుల్లో అనీమియా 32 శాతం ఉందని తెలిపారు. సిజేరియన్‌లో మనమే నెంబర్‌వన్.. ఇది సరికాదని చెప్పుకొచ్చారు. 90 శాతం సిజేరియన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 90 శాతం సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేటు- ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించ బోదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని, యోగా నేర్పించే పరిస్థితి రావాలని.. దీనిపై ఇప్పటు-÷-నంచే శ్రద్ధ పెట్టాలని, పిలిచి మాట్లాడాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సూచించారు. ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు. సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం.. ఇది సరికాదు. ఇలాంటివి ఎలా నియంత్రించాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగితే.. అందులో 42 శాతం ప్రభుత్వాస్పత్రుల్లో జరుగుతున్నాయని అన్నారు.దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ తగ్గిపోతోంది. యూపీ, బిహార్ వల్లే భారత్‌లో జనాభా బ్యాలెన్స్ అవుతోంది. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య.. జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉంది. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మన వద్ద ఎక్కువే ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నారు. మన దేశంలో సగటు- జీవిత కాలం 70 ఏళ్లుగా ఉంది. ఇమ్యునైజేషన్ 97 శాతం



సాధించాం. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించాం. త్వరలోనే వంద శాతం సాధిస్తాం. గర్భిణుల్లో అనీమియా 32 శాతంగా ఉందని వివరించారు.

# విజ్ఞాన్ భవన్‌లో జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం..




న్యూఢిల్లీ: (శ్రీచక్ర) దేశ రాజధాని ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ హాజరయ్యారు. రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులను ప్రదానం చేశారు. నటుడు మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు. అలాగే, షారూఖ్ ఖాన్ ఉత్తమ నటుడి అవార్డు అందుకున్నారు. ఉత్తమ నటి అవార్డు అందుకున్నారు రాణి ముఖర్జీ.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ చలన చిత్ర అవార్డుల్లో జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి నిలిచింది. బెస్ట్ యాక్షన్ డైరెక్షన్, స్టంట్ కొరియోగ్రఫీ - హనుమాన్, బెస్ట్ యానిమేషన్ విజువల్స్, గేమింగ్ అండ్ కామిక్ - హనుమాన్, బెస్ట్ లిరిక్స్ - బలగం (ఊరు పల్లెటూరు పాట), బెస్ట్ స్క్రీన్ ప్లే - సాయి రాజేష్ నీలం(బేబీ), బెస్ట్ ప్లే బ్యాక్ సింగర్ - రోహిత్, బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్ - డైరెక్టర్ సుకుమార్ కుమార్తె సుకృతి వేణి(గాంధీ తాత చెట్టు), ఉత్తమ నటులుగా షారుఖ్‌ఖాన్(జవాన్), విక్రాంత్(12బిష్త్ర ఫెయిల్), జాతీయ ఉత్తమ నటిగా రాణి ముఖర్జీ, జాతీయ ఉత్తమ చిత్రం- 12బిష్త్ర ఫెయిల్ నిలిచాయి. వీరందరికీ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులు మీదుగా అవార్డులను ప్రదానం చేయనున్నారు.

# శాసన మండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వివాదం




అమరావతి, సెప్టెంబర్ 23(శ్రీచక్ర) : మహిళలను గౌరవించడమే తమకు నేర్పారని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. నిండు సభలో తన తల్లిని అవమానించినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా? అంటూ ఏపీ శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను మంత్రి నారా లోకేష్ సూటిగా ప్రశ్నించారు. మంగళవారం ఏపీ శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అంతుకుముందు వరుదు కళ్యాణిని ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు సరికాదని బొత్స సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఈ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలంటూ బొత్స డిమాండ్ చేశారు. అయితే తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదంటూ మంత్రి నారా లోకేష్ క్లారిటీ ఇచ్చారు.తాను మాట్లాడినప్పుడు సభలో బొత్స సత్యనారాయణ లేరని మంత్రి లోకేష్ గుర్తు చేశార. మహిళల గురించి మీరు కూడా మాట్లాడతారా? అంటూ బొత్సపై నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను తిడితే ఆనందపడే వ్యక్తులం తాము కాదంటూ వైసీపీ సభ్యులకు మంత్రి లోకేష్ చురకలంటించారు. ఆ క్రమంలో వైసీపీ సభ్యులకు నారా లోకేష్ సమాధానం ఇస్తూపై విధంగా స్పందించారు. ఒక తల్లి పడే ఆవేదన, బాధ తనకు తెలుసునని చెప్పారు. తల్లిని అవమానిస్తే ఆ బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు.తన తల్లిని అవమానించిన వారు ఈ రోజు మహిళల గౌరవం గురించి మాట్లాడుతున్నారంటూ లోకేష్ వ్యంగ్యంగా అన్నారు. ఇప్పటికీ వైసీపీ నేతలు మహిళలను దారుణంగా అవమానిస్తున్నారంటూ మండిపడ్డారు. మహిళల గురించి మాట్లాడే హక్కు వైసీపీ నేతలకు లేదన్నారు. తమ మహిళలపై కేసులు పెట్టారని.. చేశారంటూ వైసీపీ నేతలను మంత్రి నారా లోకేష్ సూటిగా ప్రశ్నించారు.విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగదంటూ మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు. ప్రైవేటీకరణ జరగదని సభలోనే స్పష్టంగా చెప్పామని వైసీపీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం తరఫున స్పష్టంగా చెప్పినా మీకు అర్థం కావట్లేదా? అంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అది నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం: మంత్రి లోకేష్



అమరావతి, సెప్టెంబర్ 23(శ్రీచక్ర) : రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై శాసనమండలిలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాడి వేడి చర్చ నడిచింది. మంగళవారం నాడు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులు అంశంపై శాసనమండలిలో స్వల్పకాలిక చర్చ నడిచింది. ఈ సందర్భంగా ప్రతిపక్ష, అధికార నేతల మధ్య తీవ్ర చర్చ నడిచింది. విశాఖలో ఉర్సా కంపెనీకి ఎకరా భూమి 1 రూపాయికి ఇవ్వడమేంటని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. దీనికి స్పందించిన మంత్రి లోకేష్.. బొత్స వ్యాఖ్యలను ఖండించారు. ఉర్సా కంపెనీకి ఎకరా రూపాయికి ఇస్తానని తాను ఎక్కడా చెప్పలేదన్నారు మంత్రి లోకేష్. జగన్ చెప్పిన మాటలనే బొత్స సత్యనారాయణ ఇక్కడ చెబుతున్నారని విమర్శించారు. రూపాయికి ఇస్తున్నట్లు తాను చెప్పినట్లు నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధం అని శాసనమండలి వేదికగా మంత్రి లోకేష్ సవాల్ విసిరారు. టీసీఎస్, కాగ్నిజెంట్ కంపెనీలకు మాత్రమే ఎకరా రూపాయికి భూమిలిచ్చామని మంత్రి వివరించారు. ఉర్సా కంపెనీకి ఎకరా రూపాయికి ఇవ్వలేదని స్పష్టం చేశారు.

# 175 నియోజకవర్గాల్లో ఎం.ఎస్.ఎం.ఇ పార్కులు ఏర్పాటు చేస్తున్నాం

**కాకినాడ జిల్లా మల్లిశాల గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటును పరిశీలిస్తాం**
**అసెంబ్లీలో మాట్లాడిన పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్**

అమరావతి, సెప్టెంబర్ 23 (శ్రీచక్ర): రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఎం.ఎస్.ఎం.ఇ పార్కులు ఏర్పాటుచేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో స్వల్ప వ్యవధి చర్చలో ఆయన మాట్లాడారు. కాకినాడ జిల్లాలోని జగ్గంపేట మండలం, మల్లిశాల గ్రామంలో 525 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుచేసేందుకు పరిశీలిస్తామన్నారు. రోడ్డు, ఎయిర్ పోర్టు, తగిన నీటి లభ్యతపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేస్తామని తెలిపారు. ఇటీవల ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు దుబాయ్ గవర్నమెంట్‌కు కొన్ని భూములు చూపించామన్నారు. ఈ 525 ఎకరాల భూమిని కూడా వారి దృష్టికి తీసుకెళతామన్నారు. లేదంటే ఏపీఐఐసీ ద్వారా ఎలా డెవలప్ చేయొచ్చన్న దానిపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని మంత్రి టి.జి భరత్ తెలిపారు. తప్పకుండా ప్రతి నియోజకవర్గంలో ఒక ఎం.ఎస్.ఎం.ఇ పార్క్ ఏర్పాటుచేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళికతో ముందుకు



వెళుతున్నారన్నారు. ఇప్పటికే పలు పార్కులు ప్రారంభించామని, కొన్నింటికి శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. త్వరలో మరో 30 పార్కులు రెడీ అవుతాయన్నారు. ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త విధానంతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్ వలనే గతంలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుపై సభలో చర్చ.. ఆమోదం

అమరావతి, సెప్టెంబర్ 23:(శ్రీచక్ర) ఏపీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోద ముద్ర పడింది. మంగళవారం సభలో ఎస్సీ వర్గీకరణ బిల్లున సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయులు ప్రవేశపెట్టగా దీనిపై ఎమ్మెల్యేలు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాబట్టే రాష్ట్ర మంతటా ఎస్సీలు ఆనందంగా ఉన్నారని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. కర్ణాటక నుంచి గ్రూప్ ఆఫ్ టీమ్ ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం చేశారని చెప్పారు. వర్గీకరణ దేశ వ్యాప్తంగా మొదటి సారి ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు పరిచిన ఘనత చంద్రబాబు ది అని ఎమ్మెల్యే కొనియాడారు.మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తరవాత డీఎస్సీలో ఎస్సీలోని అన్ని కులాలకు ఉద్యోగాలు రావటం సంతోకరమని హర్షం వ్యక్తం చేశారు. గత ముఖ్యమంత్రి జగన్ ఎస్సీ వర్గీకరణ అసంభవమని అన్నారని మడకశిర ఎమ్మెల్యే గుర్తు చేశారు.

**ఆ ఘనత సీఎందే: పత్తిపాడు ఎమ్మెల్యే** 36 లక్షల ఐసీఎల్ నిర్మించి మాన్యువల్ స్కావేంజర్ అన్న దానికి అర్థం లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు ది అని పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు కొనియాడారు. 12 కులాలు గ్రూప్ 1, 18 కులాలు గ్రూప్2, 26 కులాలు గ్రూప్ 3లో చేర్చి 200 పాయింట్‌లతో ఇంటర్నల్ రోస్టర్ సిస్టమ్ ఏర్పాటు చేసినా రాష్ట్రం ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే అని అన్నారు. 17 వేల ఉద్యోగాల మొదటి సారిగా ఇంట్లర్నల్ రిజర్వేషన్ రోస్టర్ సిస్టాన్ని అమలు పరిచి దళితులలో ఓ విశ్వాసాన్ని నింపిన చరిత్ర నారా లోకేష్ ది అని చెప్పుకొచచ్చారు.

శ్రీచక్ర
బుధవారం సెప్టెంబర్ 24 2025

# సంపాదకీయం

## జీఎస్టీ సవరణతో అమెరికాకు చెక్

జీఎస్టీ శ్లాబుల్లో మార్పులతో కోట్ల మంది భారతీయుల రోజువారీ ఆర్థిక భారం కొంత తగ్గనుంది.నిత్యావసరాలైన పాలు, బ్రెడ్ వంటి వాటితోపాటు జీవిత బీమా, ఆరోగ్య బీమా, ప్రాణాధార ఔషధాలు లాంటి వాటిపై పన్నును పూర్తిగా తొలగించారు.చిన్న కార్లు, టెలివిజన్లు, ఎయిర్ కండిషనర్ల మీద పన్ను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గుతుంది. ఇతర సాధారణ వస్తువులైన హెయిర్ ఆయిల్, సబ్బు, షాంపూ వంటి వాటిపై 12 లేదా 18 శాతానికి బదులుగా 5 శాతం పన్ను మాత్రమే ఉంటుంది.వస్తు సేవల పన్నుల శ్లాబుల్లో మార్పులు చేస్తున్నట్లు ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల ప్రారంభంలో ప్రకటించారు.దీని వల్ల పన్నుల విధానం సరళీకృతంగా మారుతుందని...ఇంటి ఖర్చులు తగ్గుతాయని భావిస్తున్నారు.విజయ దశమి పండుగ సందర్భంగా ప్రజలు కొత్త కార్లు, దుస్తులు కొనుగోలు చేస్తారు. ఇలాంటి సమయంలో జీఎస్టీ రేట్లు తగ్గించడం పండగ సీజన్‌లో కొత్త వస్తువుల కొనుగోలుకు ఉత్సాహాన్ని ఇస్తుందని భావిస్తున్నారు.పన్ను తగ్గింపు వల్ల వినియోగ వస్తువులైన ప్యాకేజ్డ్ ఫుడ్, దుస్తుల అమ్మకాలు ఈ నాలుగు నెలల్లో పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.అమెరికా విధించిన 50శాతం సుంకాల ప్రభావాన్ని జీఎస్టీ సవరణ తగ్గించవచ్చు.ప్రజలకు డబ్బు మిగలడం వల్ల కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందని ప్రభుత్వం భావిస్తోంది.ఈ ఏడాది బడ్జెట్‌లో ఆదాయపు పన్ను శ్లాబులను మార్చడం ద్వారా రాయితీలు, రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించడం, తాజాగా అమల్లోకి వచ్చిన జీఎస్టీ కోతలు కొనుగోళ్లు పెరగడానికి సానుకూలంగా ఉన్నాయి.రిలయన్స్, హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్, మహీంద్రా అండ్ మహీంద్రా లాంటి సంస్థలు పన్నుల తగ్గింపు లాభాన్ని వినియోగదారులకు అందించడం ద్వారా అమ్మకాల్ని పెంచుకుంటున్నాయి.ఆగస్టులో ప్రధాని మోదీ ప్రకటన తర్వాత కార్ల తయారీ సంస్థలు ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో కార్ల కంపెనీల షేర్లు 6-17 శాతం పెరిగాయి.జీఎస్టీ సవరణల తర్వాత కార్ల గురించి అడిగే వారి సంఖ్య పెరిగిందని డీలర్లు చెబుతున్నారు.గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది అమ్మకాలు 30 నుంచి 40శాతం పెరుగుతాయని భావిస్తున్నట్లు ముంబయిలోని హీరో మోటోకార్ప్ షోరూమ్ డీలర్ ఒకరు చెప్పారు.”ధరలు తగ్గడంతో తొలిసారి బైక్ కొంటున్న వారి నుంచి ఎంక్వైరీలు ఎక్కువగా వస్తున్నాయి” అని హీరో మోటోకార్ప్ సంస్థ ఇండియా చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అశుతోష్ వర్మ వివరించారు.ఇప్పటి వరకు ఇలాంటి పరిస్థితి “తక్కువ ధర మోడళ్ల” విషయంలోనే ఉండేదని ఆయన అన్నారు.తాను ఈ ఏడాది 200సీసీ బైక్ కొనాలని భావిస్తున్నట్లు విశాల్ పవార్ అనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి చెప్పారు.”పండుగ డిస్కౌంట్లు, పన్నుల కోత వల్ల ఏదైనా కొనడానికి ఇదే మంచి సమయం. ఈ దసరా పండగ సందర్భంగా నేను బైక్ కొంటున్నాను” అని ఆయన అన్నారు.ఇకపై తమ ఉత్పత్తుల కొనుగోళ్లు పెరుగుతాయని వినియోగ వస్తువుల తయారీ సంస్థలు కూడా ఆశాభావంతో ఉన్నాయి.పన్ను తగ్గింపుతో పాటు దేశావ్యాప్తంగా ఈ ఏడాది పంటలు బాగా పండటంతో ఎయిర్ కండీషనర్ల వంటి వస్తువుల మార్కెట్ మెట్రో నగరాలను దాటి విస్తరిస్తుందని భావిస్తున్నట్లు గోద్రెజ్ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన సవ్యసాచి గుప్తా చెప్పారు.అయితే జీఎస్టీ తగ్గించడం వల్ల గోద్రెజ్ లాంటి కంపెనీలు డిమాండ్ ఏ మేరకు ఉంటుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో ధరల తగ్గింపుకు సంబంధించిన లేబుల్స్ ముద్రించడంలో బిజీగా మారాయి.మేం పాత, కొత్త ధరలను పక్క పక్కనే ముద్రిస్తున్నాం. దాని వల్ల వినియోగదారుడికి ధర ఎంత తగ్గిందో తెలుస్తుంది” అని సవ్యసాచి గుప్తా బీబీసీకి చెప్పారు.చిన్న బ్రాండ్లు, దుకాణదారులు తగ్గిన పన్నులకు అనుగుణంగా ధరల్ని సవరించే పని పూర్తి స్థాయిలో చేపట్టలేదు.వారి వద్ద తగినంత సమయం, వర్కర్లు లేకపోవడంతో తగ్గిన ధరలతో ప్యాకింగ్ చేయడం కష్టంగా మారింది.ముంబయిలోని ప్రఖ్యాత క్రాఫోర్డ్ మార్కెట్ నగరంలో అతి పెద్ద హోల్‌సేల్ రిటైల్ మార్కెట్.ఇక్కడ సుగంధ ద్రవ్యాల నుంచి గుండీల వరకు అన్నీ అమ్ముతారు.జీఎస్టీ శ్లాబుల్లో మార్పుల గురించి ఈ మార్కెట్‌లో కొద్ది మంది దుకాణదారులకు మాత్రమే అవగాహన ఉంది.అవగాహన ఉన్న వారిలోనూ అయోమయం కనిపిస్తోంది.తాను హోల్‌సేల్‌గా కొనుగోలు చేసిన వస్తువుల ధరల్ని సవరించిన శ్లాబులకు అనుకుణంగా ఎలా మార్చాలనే దాని గురించి సరఫరాదారులతో చర్చిస్తున్నట్లు టపాసుల దుకాణం నిర్వహిస్తున్న షేక్ రెహమాన్ చెప్పారు.ఆయన దుకాణానికి పక్కనే ఉన్న బ్రైడల్ షోరూమ్‌లో నిరాశ కనిపిస్తోంది.ప్రభుత్వం రెండున్నర వేల రూపాయల కంటే తక్కువ ఉన్న దుస్తులపై జీఎస్టీ తగ్గించింది. అంత కంటే ఎక్కువ ధర ఉన్న దుస్తులపై జీఎస్టీ 18శాతంగా ఉంది.పెళ్లికి ధరించే దుస్తుల ధరలు రెండున్నర వేల రూపాయల కంటే ఎక్కువే ఉంటాయి. దీంతో నరేష్‌కు చెందిన బ్రైడల్ షోరూమ్‌లో దుస్తులు కొంటే 18శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది.దీని ప్రభావం సరఫరా వ్యవస్థలతో పాటు డిజైనర్లు, చేనేత కళాకారులు, రిటైలర్లు, కస్టమర్లపై పడుతుంది.”భారతీయులు పెళ్లికి ధరించే దుస్తుల మీద భారీగా ఖర్చు పెడతారు. పెళ్లిళ్ల సీజన్ త్వరలో ప్రారంభం కానుంది. అయితే పన్నుల పెరుగుదల వల్ల ఈ ఏడాది కొనుగోళ్లు కాస్త మందగించవచ్చు” అని నరేష్ చెప్పారు

## నగరపాలకలో ‘అంగీకార్’ అవగాహన సదస్సు

**పిఎంఏవై-యూ 2.0 అంగీకార్‌లో భాగం ఉచిత వైద్య శిబిరం**
**అర్హులైన ఇళ్ళకు దరఖాస్తు చేసుకోవాలి**
**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచన**





కర్నూలు, సెప్టెంబర్ 23 (శ్రీచక్ర): ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ? అర్బన్ 2.0 లో భాగంగా అంగీకార్ 2025 అవగాహన కార్యక్రమం కింద నగరపాలక కార్యాలయ ఆవరణలో మంగళవారం మెడికవర్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే మరింత మెరుగ్గా పనిచేయగలుగుతారని, ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని తెలిపారు. దీని దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ఉద్యోగుల సంక్షేమంపై శ్రద్ధ చూపుతోందన్నారు. అంగీకార్ కార్యక్రమం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ? అర్బన్ 2.0లో ఒక ముఖ్య భాగమని, పేద, బలహీన వర్గాలకు గృహాల కల్పనతో పాటు సమగ్ర సంక్షేమం అందించడమే దీని ప్రధాన లక్ష్యమని వివరించారు. ఇందులో భాగంగా పీఎంఏవై?యూ 2.0 దరఖాస్తుల వేగవంతమైన ధృవీకరణ, ప్రత్యేక వర్గాల లబ్ధిదారుల చేర్పు, గృహ రుణాలపై వడ్డీ సబ్సిడీ, పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన లాభాలు, గృహ ప్రవేశ కార్యక్రమాలు, తక్కువ ఆదాయ వర్గాల కోసం లోన్ మేళాలు, అవగాహన కార్యక్రమాలు వంటి అనేక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. నగరంలో ఇళ్లు లేనివారు ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కోరారు. మధ్యతరగతి వారు ఇళ్ళ కోసం సబ్సిడి రుణాలు పొందాలని కోరారు. ఆరోగ్య శిబిరంలో ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహం, హృదయ సంబంధిత పరీక్షలు, అలాగే సాధారణ ఆరోగ్య సలహాలను వైద్యులు అందించారు. సుమారు 150 మందికి పైగా లబ్ధిదారులు, ఉద్యోగులు, ఇతరులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా ఉద్యోగులు మరింత ఉత్సాహంగా, శ్రద్ధగా విధులు నిర్వర్తించగలరని కమిషనర్ పి.విశ్వనాథ్ పునరుద్ఘాటించారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ డా.పెంచలయ్య, ఎంఐయస్ మధుసూదన్ రెడ్డి, మెడికవర్ ఆసుపత్రి వైద్యులు మురళీ మోహన్, మంజూనాథ్, మహేశ్వర్ రెడ్డి, బి.వి. కొండారెడ్డి, శేషునాయుడు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శలపాకలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్






కాజులూరు, సెప్టెంబర్ 23( శ్రీచక్ర) స్వస్థ నారి సశక్త్ పరివార్ అభయన్ కార్యక్రమంలో మంగళవారం గొల్లపాలెం పిహెచ్ సి పరిధిలో శలపాక ప్రాథమిక పాఠశాల నందు వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పోతుల గానిరాజు ప్రారంభించినారు. పిహెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ సి వి ఎల్ శ్రేయ , చంటిపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ స్వాతి లు వైద్య సేవలు అందించారు .ఈ సందర్భంగా శ్రేయ మాట్లాడుతూ మనం నిత్యం తీసుకునే ఆహారంలో నూనెలు పంచదార సాల్ట్ తగ్గించు కోవాలని తృణ ధాన్యాలు పీచు ఉన్న ఆహారం ,పండ్లు తగినన్ని తీసుకోవాలన్నారు . అలాగే శారీరకశ్రమ ఎంతైనా అవసరమని ఆరోగ్యావంతమైన జీవన శైలి అలవార్చుకోవడం ద్వారా ఉభాకాయం తగ్గించ వచ్చుకోవచ్చునన్నారు. స్త్రీలు, కౌమరబాలికలు ప్రతినెల హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు చేయంచుకోవాలని రక్తహీనత నివారణకు ఆకుకూరలు పండ్లు ఆహారం లో చేర్చుకోవాలని ఐఎఫ్ఎ మాత్రలు అవసరం మేరకు వాడాలని తెలియజేసారు .ప్లాస్టిక్ వాడకం తగ్గించడం ద్వార పర్యావరణం పరిరక్షణ చేయవచ్చని పేర్కొన్నారు .ఈ శిభిరంలో 128 మందికి వైద్య సేవలు వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమంలో శలపాక ఎంపిటిసి సభ్యులు దడాల రమేష్ , ఉప సర్పంచ్ సబ్బినిడి శ్రీనివాసరావు , స్థానిక కూటమి నాయకులు చుండ్రు వీరాజు చౌదరి , పోతురాజు భీమరావు , గరగ అర్జునరావు,సలాది వీరభద్రరావు ,కొత్తపల్లి కొండబాబు ,మాధవరపు వెంకటాచలపతి ,నున్న లక్ష్మణరావు పంచాయతీ కార్యదర్శి కె.శివకుమార్ ఎమ్ పిహెచ్ ఇఓ సిహెచ్. సూర్యారావు హెల్త్ అసిస్టెంట్ డి. సత్తిబాబు , రామకృష్ణవేణి, ధనలక్ష్మి , పారామెడికల్ సిబంది, ఎం. ఎన్ ఎంలు ,ఎమ్ ఎల్ హెచ్ పిలు, 104 సిబ్బంది ఆశాలు పాల్గున్నారు .ఈ శిభిరం లో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని పోషకాకహర శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లలో ఎన్సిడి స్క్రీనింగ్ కేన్సర్ స్క్రీనింగ్ ,ఎం సి హెచ్ సేవలు ఇమ్మ్యూనిజషన్అనేమియా స్క్రీనింగ్ మెన్స్ట్రుయల్‌పోషణ అవగాహన టి.బి.స్క్రీనింగ్‌రక్తదానంపై అవగాహనా వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

## స్త్రీ ఆరోగ్యంతోనే కుటుంబానికి వృద్ధి.వైద్యాధికారిణి లక్ష్మీప్రసన్న





రామచంద్రపురం, సెప్టెంబర్ 23( శ్రీచక్ర)కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే ఆకుటుంబం అభివృద్ధి దిశలో పయనిస్తుందని డాక్టర్ లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారంఓదురు గ్రామంలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే తద్వారా గ్రామం, రాష్ట్రం దేశం అభివృద్ధి పదంలో పయనిస్తాయని తెలిపారు. స్త్రీ పుట్టుక నుండి వ్యాధులు రాకుండా టీకాలు ఇవ్వడం, కౌమార బాల బాలికలకు వ్యాక్సిన్ చేసి, హెచ్ బి పరీక్షల నిర్వహించి నమోదు చేయవలెనని తెలిపారు. మహిళలు కిషోర్ బాలికలను స్క్రీనింగ్ చేయుట ద్వారా రక్తహీనతను గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్, డయాబెటిస్, హెచ్ బి, టిబి పరీక్షలు, క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనుమానిత క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పటల్ పంపిస్తున్నామని తెలిపారు. గ్రామ సర్పంచ్ వింజుమళ్ళ విమల కుమారి మాట్లాడుతూ ఆయుష్మాన్ వందన కార్డు, అభ ఐడి నమోదు చేస్తూ ,క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించుట, గర్భిణీ స్త్రీలకు, ప్రసూతి పరీక్షలు నిర్వహించుట, క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించి అనుమానిత కేసులను గుర్తించి రిఫర్ రిఫర్ చేయుట వంటి సేవలు ఈ క్యాంపులో నిర్వహిస్తున్నామని తెలిపినారు. డివిజనల్ సూపర్ వైజర్ జి కమల్ శేషు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఇద్దరు గర్భిణీ స్త్రీలను నూతనము గా పరీక్షించుట,12 కౌమార బాలికలలకు హెచ్ బి పరీక్ష, 78మందికి రక్తపోటు పరీక్షలు, 70 మందికి మధుమేహం పరీక్షలు జరిపి, 76మందికి క్యాన్సర్ సంబంధించిన పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఇప్పటివరకు ఐదు క్యాంపులలో అనుమానిత ఓరల్ క్యాన్సర్ 7, అనుమానిత గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్ 6 కేసులను గుర్తించి కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేసినారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండేపూడి సాయి కృష్ణ , గ్రామ నాయకులు సలాది శివరామకృష్ణ , వింజమల్ల శ్రీనివాస్ ,కొండేపూడి సత్తిబాబు , అవ్వారి సూర్యచంద్ర ప్రకాష్ ,కే అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కి చెందిన కూటమి నాయకులు నాగిరెడ్డి సతీష్ మాట్లాడుతూ డివిజనల్ సూపర్వైజర్ జి కమల్ శేషు మెడికల్ క్యాంపు అన్ని విజయవంతం అయ్యేటట్లు కృషి చేస్తున్నారని ఆరోగ్య సిబ్బందితో ప్లానింగ్ చేసుకుంటూ మెడికల్ క్యాంపుల లో ప్రజలకు మంచి సర్వీస్ అందిస్తున్నందుకు అభినందించి సన్మానించినారు. కూటమి నాయకులు శ్రీకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు డి డి వైకుంఠ రావు, జి రత్నం, కోట రామకృష్ణ సెక్రటరీ, ఎం ఎల్ హెచ్ పి లు పావని, లక్ష్మి సాయి, శ్రీరామ్, ఏఎన్ఎంలు లు రామలక్ష్మి , సూర్య కుమారి, సుధారాణి, మాణిక్యాంబ, దేవి , దుర్గా లక్ష్మి మరియు అంగన్వాడీ టీచర్లు పోషకాహార స్టాల్ ఏర్పాటు చేసినారు. ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీసిటీలో ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన




శ్రీసిటీ,సెప్టెంబర్23(శ్రీచక్ర):10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుని శ్రీసిటీ ఫౌండేషన్,తులసి ఆయుర్వేద ఆసుపత్రి సంయుక్తంగా మంగళవారం శ్రీసిటీలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. శ్రీసిటీ పరిశ్రమల ఉద్యోగులు, పరిసర గ్రామాల ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు.తులసి ఆయుర్వేదిక్ ఆసుపత్రి వైద్యులు శివప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యబృందం శిబిరంలో సేవలందించారు.200 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలతో పాటు సూచనలు, సలహాలు ఇచ్చారు. అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దీనిపై శ్రీసిటీ డైరెక్టర్ (సిఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి స్పందిస్తూ,ఈ ప్రాంతంలోని ప్రజల ఆరోగ్య భద్రతకు తాము ఎప్పుడూ పెద్దపీట వేస్తామన్నారు. ఆరోగ్య సంరక్షణ శ్రీసిటీ అభివృద్ధిలో కీలకమైన రంగాలలో ఒకటిగా పేర్కొన్నారు.ఆయుర్వేదానికి వున్న ప్రాముఖ్యత దృష్ట్యా సెప్టెంబర్ 23 ను జాతీయ ఆయుర్వేద దినంగా కేంద్రం గుర్తించిందని, ఇకపై ఏటా శ్రీసిటీలో ఆయుర్వేద దినోత్సవాన్ని నిర్వహిస్తామన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



మంత్రాలయం , సెప్టెంబర్ 23,(శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని సూగురు , చెట్నెహాళ్ళి గ్రామ రైతులకు యూరియా , నానో యూరియా ఎరువులను మంత్రాలయం తహశీల్దార్ రమాదేవి , మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ తో కలిసి రైతు సేవా కేంద్రంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలపల్లి , కల్లుదేవకుంట , 52 బసాపురం వగరూర్ గ్రామాల్లో ఉన్న రైతు సేవ కేంద్రాల్లో యూరియా ఎరువుల అందుబాటులో ఉన్నాయని , రైతులు వెళ్లి తీసుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు తిరుపతి రెడ్డి , మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ , చెట్నెహాళ్ళి గ్రామ సర్పంచ్ ఆంజీనేయులు , ఎంపిటిసి రామాంజి , తదితరులు ఉన్నారు.

## పీఎమ్ సూర్యఘర్ తో భావితరాలకు ఇంధన వనరులు ఆదా

**డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నాల రావు.**
**పిఎమ్ సూర్యఘర్ పథకంపై విస్తృత ప్రచారం**



రామచంద్రపురం, సెప్టెంబర్ 23( శ్రీచక్ర)పీఎమ్ సూర్యాఘర్ పథకాన్ని వినియోగించుకోవడం ద్వారా భావితరాలకు ఇందన వనరులు ఆదా చేసుకోవచ్చు నని రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కే. రత్నాలరావు అన్నారు.ఈమేరకుభారత ప్రభుత్వంచే నిర్దేశించ బడిన “ సేవా పర్వ” లో బాగంగా పి ఎమ్ సూర్యఘర్ పథకంపై ఎ పి ఇ పి డి సి ఎల్ రామచంద్రాపురం డీవిజన్ లో విస్తుత ప్రచారం నిర్వహిస్తున్నారు. డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజ నీరు కె. రత్నాలురావు అద్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టి.విష్ణు మూర్తి, అసిస్టెంటు ఇంజనీరు ఎమ్. వెంకటరమణ వినియోగ దారులకోసం ద్రాక్షారామం ,రామచంద్రపురం పరిధిలో వివిధ ప్రదేశాల్లో ఈనెల 17 వ తేదీ నుండి వచ్చేనెల 2 వ తారీఖువరకూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటింటికి వెళ్ళి వినియోగదారులకు సోలార్ రూఫ్ టాప్ యొక్క ఉపయోగములను వివరిస్తున్నామన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు సదస్సులో వివరిస్తూ ఒకసారి పెట్టు బడితో వినియోగదారుడు 20 ఏళ్ళ వరకు ఇంటికి అవసరమైన విద్యుత్ ను ఉచితంగా వాడు కోవడం తో పాటు వాడుకోగా మిగిలిన విద్యుత్ సంస్థకు విక్రయించండం ద్వారా తిరిగి ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈపదకానికి కేంద్ర ప్రభుత్వం 78,000 వరకు సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. వర్చ్యువల్ నెట్ మీటరింగు పద్ధతిని వివరించారు.రూఫ్ టాప్ పైన సోలార్ పలకలను అమర్చడం ద్వారా బావి తరాలకు కొన్ని ఇందన వనరులను ఆదాచేయవచ్చని, పర్యావరణాన్ని కాపాడ వచ్చని తెలిపారు. ఈ పథకం వినియోగించడం ద్వారా ‘‘జీరో ఎనర్జీ చార్జీలు”పొందుతున్న లబ్దిదారులు కూడా మాట్లాడారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తాం (ఎమ్మెల్యే చిర్రి బాలరాజు)



లజీలుగుమిల్లి సెప్టెంబర్ 23 ( శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని వంకావారిగూడెం పంచాయతీ పరిధిలో ఆయుధాలను భద్రపరిచే స్థావరం మాత్రమేనని ఆయుధ తయారీ కేంద్రము కాదని స్పష్టం చేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ డిపో ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని మరియు ఈ ప్రాంతము అభివృద్ధి చెందుతుందని గిరిజనుల చట్టాల హక్కులకు ఎటువంటి నష్టం కలగకుండా ఈ ప్రాంతమును అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ ఆయుధ డిపో పై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని గిరిజనుల మనుగడకు విఘాతం కలిగిస్తుందని కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఎవరూ నమ్మవద్దని అన్నారు.

## తిన్నెలపూడి లో స్వశక్తి పరివార్ అభియాన్..,

### మహిళలుకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్న ఐసీడిఎస్ సూపర్వైజర్ ఐ. కృష్ణమ్మ..,



కోట సెప్టెంబర్ 23 (శ్రీచక్ర): కోట మండలంలోని తిన్నెలపూడి గ్రామంలో అంగన్వాడీ సూపర్వైజర్ ఐ.కృష్ణమ్మ ఆధ్వర్యంలో పోషన్ మాహ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గర్భిణీ,బాలింతలు తీసుకోవలిసిన పోషకాలు గురించి వారికీ తెలియ చేయడం జరిగింది.తక్కువ ఖర్చు తో ఎక్కువ పోషకాలు వున్న ఆహారంను ప్రదర్శన చేశారు.అంతేకాకుండా మహిళలు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలును గూర్చి క్షుణ్ణంగా వివరించారు.ఈ కార్యక్రమంలో చెట్టేడు పీహెచ్ సి డాక్టర్.నాగరాజు,ఏ ఎన్ ఎమ్ లు గర్భిణీలు,బాలింతలు,పిల్లల తల్లులు సచివాలయం సిబ్బంది,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### పి 4 సర్వే పై శిక్షణా తరగతులుశిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న చెందోడు పంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్..,





కోట సెప్టెంబర్ 23 (శ్రీచక్ర): కోట మండలంలోని స్థానిక మండల కాన్ఫరెన్స్ హాల్ నందు బిఫోర్ సర్వే పై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో చెందోడు పంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ మేరకు జూ4 కార్యక్రమంపై మంగళవారం శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ శిక్షణా తరగతులకు మండలంలోని సచివాలయ ఉద్యోగులు హాజరయ్యారు.ఈ సమావేశంలో పంచాయతీ సెక్రటరీ కిరణ్ మాట్లాడుతూ బంగారు కుటుంబాలు,మార్గదర్శి మధ్య అవగాహన,అనుసంధానం చేయు విషయమై తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బొజ్జల రిషిత

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 23(శ్రీచక్ర):ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును తొట్టంబేడు మండలం లింగమ నాయుడు పల్లె గ్రామానికి చెందిన కె శివ కుమార్ కు కుటుంబ సభ్యులకు 4,76,000/- రూపాయల చెక్కును బొజ్జల రిషితా రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు గ్రహీతలు ధన్యవాదములు తెలిపారు



## ఆర్యవటంలో డిఎన్ఎఫ్ ఫౌండేషన్ ద్వారా చేపట్టిన నిర్మాణం

### మూడురోజుల్లోనే ఒక దశకు చేరుకున్న నిర్మాణం చూపర్లను సైతం ఆశ్చర్యపరుస్తున్న వైనం





కాజులూరు, సెప్టెంబర్ 23( శ్రీచక్ర)డిఎన్ ఎఫ్ ఫౌండేషన్ అధినేత, జనసేన యువనేత దేగలనాగేంద్ర అగ్ని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చి తలపెట్టిన ఉచిత గృహ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో ఇటీవల ఎస్సీ పేటలో దళిత కుటుంబానికి చెందిన ఇల్లు అగ్నికి ఆహూతై సర్వం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డన పడ్డారు. దీంతో ఆకుటంబంలో భార్యాభర్తలతో పాటు ముగ్గురు చిన్నపిల్లలు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఈ విషయం స్థానికులు ద్వా తెలుసుకున్న జనసేన యువనేత నాగేంద్ర చలించిపోయరు. దీంతో గ్రామానికి చెందిన సందాల వీర వెంకట సత్యనారాయణ (బాబీ) విజ్ఞప్తి మేరకు దేగల నాగేంద్ర ఫౌండేషన్ (డిఎన్ఎఫ్) చైర్మన్ దేగల నిలిచి నాగేంద్ర ఆకుటుంబానికి అండగా నిలిచి కొత్త ఇల్లు నిర్మించి ఇవ్వానున్నట్ల హామి ఇచ్చారు. ఈ క్రమంలో నాగేంద్ర తల్లిదండ్రులు, బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ దంపతుల చేతుల మీదుగా తమ కుమారు నాగేంద్ర ఇచ్చిన హామీ మేరకు నూతనంగా నిర్మించనున్న గృహానికి గత శుక్రవారం శాస్త్రోక్తంగా భూమిపూజ చేసిన విషయం పాఠకులకు విదితమే. ఈసందర్భంగా నెల రోజుల్లో ఇంటి నిర్మాణం పూర్తి చేసి అప్పగించనున్నట్లు డిఎన్ఎఫ్ ఫౌండేషన్ అధినేత నాగేంద్ర సూచనలు మేరకు అక్కడ కు విచ్చేసిన డిఎన్ఎఫ్ ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి తగ్గట్టుగానే ఆర్యావటం గ్రామంలో గత మూడు రోజుల నుండి ఇంటి నిర్మాణం పనులు శరవేగంగా జరగడంతో స్థానిక ప్రజల సైతం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే గృహ నిర్మాణ పనుల్లో భాగంగా గుమ్మం ముహూర్తం చేసి ఇంటికి గుమ్మానన్ని సైతం పెట్టి పనులు ఒక దశకు తీసుకొచ్చారు.దీంతోనాగేంద్ర డిఎన్ఎఫ్ ద్వారా సేవా దృక్పథంతో తలపెట్టిన కార్యక్రమాలు తక్కువ సమయంలోనే విస్తరించి ఆపద వస్తే నేనున్నా నంటూ ముందుకు సాగుతున్న నాగేంద్ర సేవా గుణానికి రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## నేటితరం యువతకు సంస్కృతి సాంప్రదాయాలు విశిష్టత తెలియజేయాలి

### మోడరన్ అధినేత లైన్ జీవీ రావు.

### మోడరన్లో ఘనంగా దసరా ఉత్సవాలు





రామచంద్రపురం, సెప్టెంబర్ 23( శ్రీచక్ర) నేటితరం యువతకు మన సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పండుగలు యొక్క విశిష్టతను తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని మోడరన్ విద్యాసంస్థలు అధినేత లైన్ జీవీ రావు పేర్కొన్నారు రామచంద్రపురం పట్టణం ఎస్.ఎం.టి.జిఎండి మోడరన్ హైస్కూల్ లో మంగళవారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైందవ ధర్మాన్ని, దుర్గామాత అలంకరణల విశిష్టతను తెలియజెప్పేలా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ నేటితరం విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలను, పండుగలు విశిష్టతను తెలియజేసేలా ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి.వి.రావు మాట్లాడుతూ స్త్రీ మూర్తి శక్తి స్వరూపిణి అని తెలియజెప్పే పండుగ దసరా అని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో సమస్త జనావళి ఆనందంగా ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సి.హెచ్.రాజేష్ ,హైస్కూల్ ఇంచార్జ్ వై. రాజు, మోడరన్ స్టాప్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ ఆరోగ్యమే కుటుంబానికి భరోసా : డాక్టర్ చప్పిడి





రామచంద్రపురం, సెప్టెంబర్ 23 (శ్రీచక్ర)మహిళల ఆరోగ్యమే ప్రతి కుటుంబానికి బలం అని మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలని క్రమం తప్పకుండా పరీక్ష చేసుకుంటూ సమతుల్యమైన ఆహారాన్ని తీసుకోవాలని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అలయన్స్ ఇంటర్నేషనల్ పాస్టర్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కరప పీహెచ్సీ వద్ద స్వచ్ఛ నారి శశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశిష్ట అతిథిగా విచ్చేసి మాట్లాడారు ఎం ఎల్ హెచ్ పి సౌజన్య అధ్యక్షత వహించిగా జనసేన మండలాధ్యక్షులు బండారు మురళి టిడిపి మండల అధ్యక్షులు దేవు వెంకన్న రాష్ట్ర జనసేన కార్యదర్శి గంగాధర్ భోగి రెడ్డి కొండబాబు యాళ్ల వీర వెంకట సత్యనారాయణ పిహెచ్సి వైద్యులు డాక్టర్ సయ్యద్ అఫ్రోజ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ యేసు రత్నం వైద్య సిబ్బంది మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్రగడ రమేష్ అలయన్స్ సౌత్ ఇండియా ట్రెజరర్ వనం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు శిబిరానికి విచ్చేసిన వారికి యాళ్ల వీర వెంకట సత్యనారాయణ పండు),భోజనం వసతి మరియు ఏర్పాట్లు సహకరించారు ఈ శిబిరంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ఐసిడిఎస్ సిబ్బంది ఏ విధమైన సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి ఏ ఆహారం తీసుకోవాలి అలాగే అంగన్వాడీ ఇచ్చే ఆహారం అన్ని వివరంగా తెలియజెప్పడం, స్త్రీలు ఏ విధంగా స్వయం పరీక్షలు చేసుకోవాలి వివరంగా చెప్పడం జరిగింది కార్యక్రమంలో మురళి, గంగాధర్,రమేష్,కోన వెంకటలక్ష్మి ప్రసాద్ తదితర కూటమి నాయకులు ప్రసంగించడం జరిగింది ఇంతటి మంచి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న కేంద్ర మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వ అధినేతలు మోదీ బాబు పవన్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞత అభివందనములు తెలియజేశారు అధిక సంఖ్యలో ప్రజలు ఏఎన్ఎంలు హెల్త్ అసిస్టెంట్స్ ఎం ఎల్ హెచ్ పి లు తదితరులు పాల్గొన్నారు

## త్రాగునీటి కొరకు ప్రజలు ఇబ్బంది పడరాదన్నదే ప్రధాన లక్ష్యం

ఒంగోలు, జిల్లాలో త్రాగునీటి కోసం ప్రజలెవరూ ఇబ్బంది పడరాదన్నదే తన తొలి ప్రాధాన్యమని కలెక్టర్ శ్రీ.పి.రాజాబాబు స్పష్టం చేశారు. ఈ దిశగా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్. గోపాలకృష్ణతో కలిసి జిల్లాలో తాగునీటి సరఫరా, భూగర్భ నీటిమట్టం, నీటి వనరులను పెంచేందుకు చేపట్టాల్సిన కట్టడాలపై ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల వనరులు, డ్వామా, పంచాయతీ, జిల్లా పరిషత్, ఇరిగేషన్, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ సోమవారం తన చాంబర్లో సమీక్షించారు. జిల్లాలో తాగునీటి వనరులు, ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్న తీరుపై ఆయన ఆరా తీశారు. కాగా పైపులైన్లు, ట్యాంకర్ల ద్వారా అందిస్తున్న వివరాలను ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. బాల శంకరరావు సందర్భంగా కలెక్టరుకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ ద్వారా త్రాగునీటి ట్యాంకర్ల గమనాన్ని పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. భూగర్భ నీటిమట్టం, వాటిని పెంచేందుకు చేపట్టిన చర్యలను భూగర్భ నీటి వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ( ఇన్చార్జి ) డి. వందనం వెల్లడించారు. నీటి వనరుల సంరక్షణ, భూగర్భ నీటి మట్టాన్ని పెంచేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల వివరాలను డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్ తెలియజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ త్రాగునీటి కోసం ప్రజలు రోడ్డు ఎక్కే పరిస్థితి రాకూడదన్నారు. ట్యాంకర్ల సరఫరాలో ఎస్సీ, ఎస్టీ కాలనీల పట్ల పక్షపాతం ఉండరాదని స్పష్టం చేశారు. నిర్దిష్ట ప్రాంతాలకు కాకుండా మంచినీటి ట్యాంకులు డైవర్ట్ అయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. బోర్లు వేసే విషయంలో భూగర్భ నీటి వనరుల శాఖ గుర్తించిన జియో కోఆర్డినేట్స్ తో సమన్వయం చేసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. నీళ్లు లేనిచోట బోర్లు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయరాదని చెప్పారు. మంచినీటి పథకాల మరమ్మతులు, ఇతర ఖర్చులకు నిధులు మంజూరు చేయిస్తానని కలెక్టర్ తెలిపారు. చెరువులలో పూడిక తీతపైనా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక యాప్.... త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్య ఎదురైనా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి వెళ్లేలా ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో ఒక యాప్ ను రూపొందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఏయే అంశాలను ఇందులో పొందుపరచాలో అధ్యయనం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు చెప్పారు. కలెక్టరేట్లో శాశ్వత కంట్రోల్ రూమ్... వివిధ అంశాలకు సంబంధించి తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నట్లుగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన 24 గంటలూ పనిచేసేలా కలెక్టరేట్లో ఒక కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ అంశాలు, వర్షాలు, ఇతర విపత్తుల సమయంలో జిల్లా కేంద్రం నుంచి పరిస్థితిని పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయి సిబ్బందికి దిశా నిర్దేశం చేసేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం త్రాగునీటి సమస్యపై తక్షణమే దృష్టి సారించాలన్నారు. జిల్లా మొత్తంమీద త్రాగునీటికి ఉన్న డిమాండు, క్షేత్రస్థాయిలో సరఫరా అవుతున్న తీరును ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా పర్యవేక్షించేలా సంబంధిత శాఖల నుంచి ఒక ఉద్యోగిని ఇక్కడ కేటాయించాలని చెప్పారు. సమస్యలపై ప్రజలు నేరుగా మాట్లాడేలా ప్రత్యేకంగా ఫోన్ నెంబరును కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇరిగేషన్ ఎస్.ఈ. వరలక్ష్మి, ఏపీ సి పి డి సి ఎల్ ఎస్.ఈ. కట్టా వెంకటేశ్వర్లు, డిపిఓ ఎం.వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యేలపై చర్యలు...

అమరావతి, సెప్టెంబర్ 23, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన వైసీపీ? 11మంది ఎమ్మెల్యేలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో ఆ పార్టీకి టెక్నికల్‌గా ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కలేదు. అయితే? సభలో నాలుగు పార్టీలు ఉండగా? మూడు కూటమి మిత్రపక్షాలే. ఇక మిగిలి ఉంది మేమే కాబట్టి? మాకు ఆ హోదా కావాలన్నది వైసీపీ డిమాండ్. ప్రధాన ప్రతిపక్ష హోదా ఎలాపడితే అలా ఇచ్చేసేదికాదని, సభా నియమాల ప్రకారం నడుచుకుంటూ అందుకు తగ్గట్టు జనం ఇచ్చిన తీర్పును బట్టే ఇచ్చేదన్నది ప్రభుత్వ వాదన. ఈ విషయంలో వైసీపీ కోర్ట్‌కు వెళ్ళినా లక్ష్యం మాత్రం నేరవేరలేదు. తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఉండదు కాబట్టి మేం? అసెంబ్లీకి రాబోమంటూ? పట్టుదలగా ఉన్నారు మాజీ సీఎం జగన్. ఈ పరిస్థితుల్లో? వైసీపీ ఎమ్మెల్యేలకు కొత్త భయం పెరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలు జరిగే ప్రతీసారి వైసీపీ వాళ్లు సభకు రావాలి.. రాకుంటే చర్యలు తప్పవని అంటున్నారు స్పీకర్, డిప్యూటీ స్పీకర్. బడ్జెట్ సెషన్‌లో వైసీపీ సభ్యులు మమ అనిపించినా? టెక్నికల్‌గా అవి కౌంట్‌లోకి రాలేదు. దీంతో వరుసగా 60 రోజులు సభకు హాజరుకాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవచ్చని తాజాగా హాట్ కామెంట్స్ చేశారు ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు.ప్రస్తుతం సెషన్ నడుస్తున్న క్రమంలో? సభకు హాజరవకుంటే? అనర్హత వేటు వేస్తామని, మీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కూడా హెచ్చరించారు. ఇదే ఇప్పుడు పొలిటికల్ హాట్ అయ్యింది. తమ ఎమ్మెల్యేలపై చర్యల అంశంలో గతంలోనే స్పందించారు వైసీపీ అధ్యక్షుడు జగన్. వాళ్లకు బుద్ధి పుట్టినట్టు చర్యలు తీసుకోమనండి? ఎవరు కాదన్నారంటూ రియాక్ట్ అయ్యారాయన. తాజాగా వైసీపీ ఎల్పీ సమావేశంలో కూడా ఇదే అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వాళ్ళు ఈ అంశాన్ని జగన్ ముందు ప్రస్తావించటంతో ఆయన కూడా గతంలో స్పందించిన తరహాలోనే చర్యలు తీసుకోనివ్వండి.. చూద్దాం అన్నట్టు తెలిసింది. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించటానికే కదా? మనం సమయం అడుగుతోంది. టెక్నికల్ రీజన్స్‌తో ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా కనీసం నిర్దిష్ట సమయం ఇస్తామని కూడా క్లారిటీగా చెప్పడం లేదు? 40 శాతం ఓట్లు వచ్చిన మనల్ని సాధారణ సభ్యులుగా పరిగణించి రెండు, మూడు నిమిషాల సమయం ఇస్తే సరిపోదు కదా.. అని జగన్ అన్నట్టు చెప్పుకుంటున్నారు. అదే సమయంలో? సభకు వెళ్ళని సభ్యుల మీద ఏకపక్షంగా చర్యలు తీసుకోవడం కూడా సాధ్యం కాదనేది వైసీపీ వర్షన్. చర్యలు తీసుకోబోయే ముందు స్పీకర్ వైసీపీ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలి. ఆ నోటీసులకు వాళ్ళు సమాధానం చెప్పాలి. ఆ సమాధానాలకు సంతృప్తి చెందక పోతేనే.. స్పీకర్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.అయితే ఈ విషయంలో ఇప్పటికే వైసీపీ కోర్ట్‌కు వెళ్లి ఉండటం, స్పీకర్ యాక్షన్ తీసుకున్నా తిరిగి కోర్టును ఆశ్రయించే అవకాశం ఉండటం లాంటి కారణాలతో సాగదీత ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అంతేతప్ప ఇప్పటికిప్పుడు యాక్షన్ తీసుకునే అవకాశం ఉండకపోవచ్చన్నది విశ్లేషకుల మాట. దీంతో ఒకరిద్దరు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మినహా మిగతా వారిలో దాని గురించి అంత టెన్షన్ లేనట్టు తెలుస్తోంది. ఒకవేళ సీరియస్ యాక్షన్ తీసుకున్నా? దానికి విరుగుడు మందును పార్టీ అధినేత జగన్ ఎలాగూ సిద్ధం చేస్తారు కాబట్టి కంగారేం లేదన్నది సీనియర్ ఎమ్మెల్యేల అభిప్రాయం అట. సభకు హాజరవలేదని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకున్న దాఖలాలు దేశంలో ఎక్కడా లేవని గుర్తు చేస్తున్నారు పొలిటికల్ పండిట్స్. రాజకీయ సవాళ్ళకు, చట్టపరంగా తీసుకునే చర్యలకు చాలా తేడా ఉంటుందని భావిస్తున్నారు. అయితే? ఇవన్నీ తెలియకుండానే స్పీకర్, డిప్యూటీ స్పీకర్ కామెంట్స్ చేస్తారా అన్నది ఇంకో క్వశ్చన్. దీంతో గవర్నమెంట్ యాక్షన్, అందుకు వైసీపీ రియాక్షన్ ఎలా ఉండబోతున్నాయన్నది ఆసక్తికరంగా మారింది.

# అసెంబ్లీకి వైసీపీ ఎమ్మెల్యేలు...

విశాఖపట్టణం, సెప్టెంబర్ 23, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీకి గుడ్ బై చెబుతారా? తమంతట తాము బయటకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారా? లేకుంటే అధికార పార్టీ ప్రలోభ పెడుతోందా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లా అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం తాజాగా ఒక ప్రకటన చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్ళిపోయే అవకాశం లేదని తేల్చి చెప్పారు. చివరి వరకు తమ కుటుంబం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతుందని.. జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయులమని చెప్పుకునే ప్రయత్నం చేశారు. అయితే ఉన్నపలంగా వైసీపీ ఎమ్మెల్యే ఇప్పుడు పార్టీ మారడం లేదని చెప్పడం మాత్రం హాట్ టాపిక్ అవుతోంది. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు టిడిపిలో చేరడం కూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఏడాది పాటు ఎదురుచూసిన వారు ఇప్పుడు చేరుతుండడం ఆసక్తికరంగా

## జగన్ తో విబేధిస్తున్న ఆ ఆరుగురు

మారింది. అదే సమయంలో బిజెపిలోకి ఒక ఎమ్మెల్సీ వెళ్లడం కూడా చర్చకు దారితీస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చుట్టూ ఏదో జరుగుతోందన్న అనుమానం బలపడుతోంది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 11 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అందులో ఐదుగురు పార్టీలో సీనియర్లు. ఆపై జగన్మోహన్ రెడ్డి సొంత సామాజిక వర్గానికి చెందినవారు. మిగతా వారు మాత్రం కొత్తవారే. కూటమి ప్రభంజనాన్ని సైతం తట్టుకొని నిలబడ్డారు. అయితే వారు అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అనాలని ఎక్కువ మందికి ఆలోచన ఉంటుంది. ఎందుకంటే ఎమ్మెల్యేగా గెలిచి సభలో అడుగుపెట్టడం అనేది ప్రతి ఒక్కరి కల. కానీ జగన్మోహన్ రెడ్డి రాజకీయ కోణంలో ఆలోచించి సభకు గైర్హాజరవుతున్నారు. అయితే వైసీపీకి తక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నా.. అందులో ఎక్కువ మంది జగన్ నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. దీంతో వారంతా అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.ఏపీలో అసెంబ్లీ సమావేశాలు ఈనెల 18న ప్రారంభం అయ్యాయి. అదే రోజు జగన్ పార్టీ ఎమ్మెల్యేలు తో సమావేశం అయ్యారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని తేల్చి చెప్పారు. సభకు హాజరైన మాట్లాడే అవకాశం ఇవ్వనందున.. మనం సభకు వెళ్లడం వృధా ప్రయాస అని చెప్పుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఒకరిద్దరు ఎమ్మెల్యేలు బాహాటంగానే వ్యాఖ్యానాలు చేసినట్లు ప్రచారం సాగుతోంది. సభకు వెళితే బాగుంటుందన్న అభిప్రాయం వినిపించింది. అయితే సీనియర్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సారథ్యంలో మీరు సభకు వెళ్ళొచ్చని జగన్ ఎమ్మెల్యేలతో అన్నట్లు కూడా టాక్ నడిచింది. కానీ అందుకు పెద్దిరెడ్డి విముఖత చూపడంతో అక్కడితో ఆ చర్చ ఆగిపోయింది. జగన్ తిరిగి బెంగళూరు వెళ్ళిపోయారు.ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల అంశంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పాడేరు వైద్య కళాశాల విషయంలో కూడా ఉమ్మడి విశాఖ జిల్లా నేతలు ఆందోళన చేపట్టారు. అయితే పక్కనే ఉన్న అరకు ఎమ్మెల్యే మత్స్య లింగం మాత్రం హాజరు కాలేదు. ఆపై సీఎం చంద్రబాబు సమక్షంలో వైసీపీ ఎమ్మెల్సీలు టిడిపిలో చేరారు. దీంతో రాజకీయంగా కూటమి సరికొత్త ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డిని విభేదించి ఓ ఐదు, ఆరుగురు ఎమ్మెల్యేలు సభకు హాజరైతే ఇబ్బందుల్లో పెట్టవచ్చున్న ఆలోచనలో కూటమి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రముఖంగా అరకు ఎమ్మెల్యే మత్స్య లింగం పేరు వినిపిస్తోంది. ఆయనతో పాటు ఓ ఐదుగురిని సభకు రప్పించి.. ప్రజాక్షేత్రంలో జగన్మోహన్ రెడ్డిని పలుచన చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ప్రజలకు 8 వేల కోట్లు మిగులు

నెల్లూరు, సెప్టెంబర్ 23, దేశంలో నూతన జీఎస్టీ విధానం ఈరోజు నుంచి అమల్లోకి వచ్చింది. సామాన్యులకు ఊరటనిచ్చేలా అనేక వస్తువులపై జీఎస్టీని తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. చాలా రకాల వస్తువులను ఐదు శాతం జీఎస్టీ పరిధిలోకి రావడంతో వాటి ధర తగ్గనుంది. నూతన జీఎస్టీ విధానానికి సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక బుక్ లెట్ విడుదల చేశారు. ఇది పూర్తిగా తెలుగులోనే రూపొందించారు. మరోవైపు కొత్త జీఎస్టీ విధానం కారణంగా ఏపీ ప్రజలకు 8 వేల కోట్ల రూపాయల వరకు ప్రయోజనం అని ఏపీ వాణిజ్య పనుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు తెలిపారు.చాలా వస్తువులపై ప్రస్తుతం జీఎస్టీ 18% ఉంది. అది ఐదు శాతానికి తగ్గితే భారీగా ధరలు తగ్గుతాయని వాణిజ్య పనుల శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా వెన్న, నెయ్యి,పన్నీరు, సబ్బులు, షాంపూ, హెయిర్ ఆయిల్, ప్రాసెస్డ్ ఫుడ్, బిస్కెట్లు, కాఫీ వంటి వాటిపై పన్ను తగ్గనుంది. ప్యాకైజ్డ్ పాలు, పన్నీరు, బ్రెడ్ వంటి వాటికి జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయింపు లభించింది. ద్విచక్ర వాహనాలు, చిన్న కార్లు, టీవీలు, ఏసీలు, సిమెంట్ వాటిపై జీఎస్టీని 28% నుంచి 18 శాతానికి తగ్గించడంతో మధ్యతరగతి వారికి భారీ ఉపశమనం. స్వీట్లు,చాక్లెట్లు, ఐస్ క్రీమ్స్ మీద కూడా పన్ను ఐదు శాతానికి తగ్గనుంది. వ్యవసాయ రంగానికి సంబంధించి ఎరువులు, పురుగు మందులు, ట్రాక్టర్ల పై జిఎస్టి 15% నుండి ఐదు శాతానికి తగ్గించారు.ఇక ఏపీలో ప్రత్యేకంగా జీఎస్టీ తగ్గింపుతో చాలా రంగాలకు ఉపయోగం ఉంది. ముఖ్యంగా చేనేత, హస్తకళలకు సంబంధించి జీఎస్టీ తగ్గింపుతో చాలా రకాల ప్రయోజనాలు కలగనున్నాయి. మన రాష్ట్రంలో చేనేత రంగానికి సంబంధించి పొందూరు ఖాదీ, ధర్మవరం, పోచంపల్లి, మంగళగిరి చేనేత వృత్తుల వారికి.. ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలపై కూడా జీఎస్టీ తగ్గింపు ప్రభావం అధికంగా ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో ఎగుమతులు పెరిగేందుకు అవకాశం లభించనుంది. సేవ రంగం, హోటల్ వసతులపై జిఎస్టి తగ్గింపు వల్ల.. హోటల్ చార్జీలు కూడా తగ్గుతాయి. ఫలితంగా విశాఖ లాంటి పర్యాటక నగరంలో సామాన్యుడికి సైతం షెల్టర్ దక్కి అవకాశం ఉంది. ప్రజారోగ్యానికి సంబంధించి మందులు, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం లపై కూడా జీఎస్టీని తగ్గించడం మంచి నిర్ణయం. ఇది రాష్ట్రానికి ఎంతో మేలు జరిగేలా ఉందని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు

# రాజీనామాకు సిద్ధమౌతున్న మరో ఏడుగురు ఎమ్మెల్సీలు

విజయవాడ, సెప్టెంబర్ 23, ఏపీలో విచిత్ర రాజకీయ పరిస్థితుల కొనసాగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూటమి టార్గెట్ చేస్తోంది. కూటమిని తట్టుకొని నిలబడాలని చూస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలో శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే పోరాడుతోంది. ప్రభుత్వ వైఫల్యాలను వైసీపీ ఎమ్మెల్సీలు ఎండగడుతున్నారు. మండలి చైర్మన్గా వైసీపీ నేత ఉండడంతో గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. మంత్రులు ధీటుగా బదిలిస్తున్నారు కానీ.. కూటమి ఎమ్మెల్సీ ల నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందడం లేదు. అందుకే ఇప్పుడు టిడిపి కూటమి శాసనమండలిపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. పెద్ద ఎత్తున వైసీపీ ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే ఏడాది కిందట వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు ఇప్పుడు కూటమి బాటపడుతున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత దాదాపు ఆరుగురు వరకు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి. వారి రాజీనామాకు చైర్మన్ తెలపకపోవడంతో పొలిటికల్ జంక్షన్ లో నిలబడి పోయారు. అయితే ఇప్పుడు ప్రత్యేక వ్యూహంతో కూటమి ఆహ్వానించడంతో ఆ పార్టీలో చేరిపోయారు. అయితే మండలి పై పూర్తి పట్టు సాధించేందుకు చంద్రబాబు గట్టి ప్లాన్ వేసినట్లు సమాచారం.శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత ఉంది. 2027 నాటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి కూటమి బలం పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం మండలిలో 58 మంది సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం అధికారికంగా తెలుగుదేశం పార్టీకి 10, జనసేనకు ఒక ఎమ్మెల్సీ ఉన్నారు. అయితే మార్చిలో జరిగిన ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్సీలు కూటమికి సొంతమయ్యారు. ప్రస్తుతం శాసనమండలిలో టిడిపి కూటమి బలం 16 మంది ఎమ్మెల్సీలు. మరో ఏడుగురు ఎమ్మెల్సీలు కూటమి పార్టీల్లో చేరారు. ఈ లెక్కన కూటమి బలం 23 కు చేరింది. ఇంకా చాలామంది ఎమ్మెల్సీలు టిడిపి కూటమి టచ్ లోనే ఉన్నారు. ఈ లెక్కన మరో ఏడుగురు ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకుంటే.. మండలిలో కూటమికి చేజిక్కినట్టే. మొన్న ఆ మధ్యన విజయనగరం జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్సీ టిడిపికి సహకరించారని అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయన కోర్టుకు వెళ్లి ఎమ్మెల్సీ పదవిని తిరిగి పొందారు. టిడిపికి మద్దతు గానే ఉన్నారు. అలాంటి చాలామంది ఎమ్మెల్సీలు ఉన్నారు.ప్రస్తుతం మండలి చైర్మన్ వద్ద ఏడుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా లేఖలు ఉన్నాయి. అవి ఆమోదానికి నోచుకోవడం లేదు. దీంతో ఎమ్మెల్సీలు కోర్టుకు వెళ్లారు. వారి రాజీనామాల విషయంలో కోర్టు అనుకూల తీర్పు ఇస్తే.. మరో ఏడుగురితో సైతం రాజీనామా చేయించేందుకు కూటమి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. తద్వారా సభలో 30 మంది ఎమ్మెల్సీలతో చైర్మన్ మోసేన్ రాజు పై అవిశ్వాసానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ కోర్టుకు ఆశ్రయించారు. దీంతో ఓ పదివేల రూపాయలు జరిమానా కట్టాలని శాసనమండలి కార్యాలయానికి ఆదేశించింది కోర్టు. ఈ కేసు విచారణకు గాను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని కోర్టు ఆ నిర్ణయానికి వచ్చింది. దీంతో రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీల విషయంలో కోర్టు సానుకూల తీర్పు వస్తుందని భావిస్తున్నారు. కోర్టు తీర్పు ఆధారంగా శాసనమండలిలో వైసిపి భవితవ్యం ఆధారపడి ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# కాకినాడ ను వదలని రేషన్ మాఫియా

కాకినాడ, సెప్టెంబర్ 23, కాకినాడ అనగానే ఠక్కున గుర్తుకు వచ్చేది బీచ్ అనుకుంటారంతా... లేదా పోర్ట్ అనుకుంటారు.. కానీ రాజకీయ విమర్శలపరంగా వెంటనే గుర్తుకు వచ్చేది కాకినాడ పోర్ట్ కేంద్రంగా నడిచే అక్రమ పీడీఎస్ బియ్యం మాఫీయా గురించే. సంవత్సరాల కాలంగా వేళ్లూనుకుపోయిన ఈ మాఫియాను అడ్డుకట్ట వేయాలంటే కూటమి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటేనే తప్ప మరో మార్గం లేదన్న వాదను ఎక్కువగా వినిపిస్తుంటాయి. ఎందుకంటే గత వైసీపీ పాలనలో ఈ మాఫికా కార్యకలాపాలకు గేట్లు ఎత్తేశారన్న ఆరోపణలున్నాయి. వైసీపీ నేతలే టార్గెట్‌గా అప్పట్లో ఎన్నికల ప్రచారంలో కూడా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కీలక ఆరోపణలు చేస్తూ అధికారంలోకి రాగనే మీ తాట తీస్తామని హెచ్చరించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 15 నెలల సమమం గడుస్తున్నా కాకినాడ పోర్టు కేంద్రంగా నడుస్తోన్న పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా మాత్రం ఏమాత్రం అడ్డుకట్టపడలేదన్నది పలువురి మాటగా వినిపిస్తోంది. తాజాగా ఇదే విషయాన్ని ఇటీవలే అమరావతి జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఏపీ డిప్యూటీ సీఎం సంధించిన పలు ప్రశ్నలు పలు అనుమానాలకు తావిస్తున్నాయి. కాకినాడ జిల్లా కలెక్టర్‌ను పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై ప్రశ్నలతో ఉక్కిరి బిక్కిరి చేశారు. ఇది రాజకీయంగా ప్రధాన్యత సంతరించుకుంది. కానీ పవన్ కళ్యాణ్ ప్రశ్నలకే పరిమితం అయ్యారా అన్న విమర్శలొస్తున్నాయి. ఎన్నికలకు ముందు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచార సభల్లో కాకినాడ కేంద్రంగా జరుగుతోన్న అక్రమ బియ్యం రవాణా విషయంలో కీలకంగా వ్యాఖ్యానించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిని హెచ్చరించారు కూడా. అయితే కూటమి ప్రభుత్వం కోలువు తీరింది.. ఒకసారి ఏపీ డిప్యూటీ సీఎం హోదాలో పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టులో తనిఖీలు చేశారు. సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పలుసార్లు పోర్టులో తనిఖీలు చేసి కొంత సరుకును సీజ్‌కూడా చేయించారు. కానీ ప్రస్తుతం వినిపిస్తోన్న మాట కాకినాడ కేంద్రంగా సాగుతోన్న పీడీఎస్ అక్రమ రవాణా విషయంలో కూటమి ప్రభుత్వం ఏమాత్రం అడ్డుకట్టవేయలేకపోయిందన్న విమర్శలు వినిపిస్తోన్నాయి.. ఈ కారణమే ఇటీవల జరిగిన కలెక్టర్ల సదస్సులో పవన్ కళ్యాణ్ ఈ ప్రశ్నలు సంధించారన్న ప్రచారం జరుగుతోంది. కూటమికి చెందిన నేతలు, అధికారులు, పీడీఎస్ అక్రమ రవాణా మాఫియాతో కలిసిపోయారని కూడా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ఎందుకు పెరిగింది? గత ఐదు సంవత్సరాల్లో కాకినాడ పోర్ట్ కేంద్రంగా పిడిఎస్ బియ్యం నమూనా పేరుతో ఎగుమతులు జరుగుతున్నాయి. రేషన్ డీలర్లు, మిల్లర్లు, స్మగ్లర్ల మధ్య నెట్‌వర్క్ ఏర్పడి రేషన్ కార్డుదారుల నుంచి తక్కువ ధరలో బియ్యం కొని, తిరిగి మిల్లింగ్ చేసి, పెద్దలకి అధిక ధరకు అమ్ముతున్నారని విచారణల్లో తేలితే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? ప్రభుత్వ నేతలు, కొన్ని పోలీసు అధికారులు నుంచి కూడా మద్దతు ఉన్నట్లు ఆరోపణలు రావడం వెనుక వాస్తవం ఎంత.? 2024లో కాకినాడ పోర్ట్ ద్వారా సుమారు 13 లక్షల మెట్రిక్ టన్నులపైగా బియ్యం ఎగుమతి అయినట్లు అధికార లెక్కలు చూపిస్తున్నాయి. ఇందులో అక్రమ పీడీఎస్ బియ్యం వాటా ఎంత.? ఇలా అనేక ప్రశ్నలు సామాన్యుల నుంచి వినిపిస్తున్నాయంటున్నారు.కాకినాడ పోర్టు కేంద్రంగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై జరుగుతోన్న చర్చ అటుంచితే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక దీనిపై దృష్టిసారించి చర్యలు ప్రారంభించారనే చెప్పవచ్చు. కాకినాడ పోర్టుపై నియంత్రణ, అక్రమ బియ్యం రవాణా నిరంతర నిఘా.. అధిక చెక్‌పాయింట్లు తనిఖీలు.. అధికారుల నిరంతర తనిఖీల ద్వారా బియ్యం సంబంధిత గోదాములు, లారీలు సీజ్ చేస్తోంది.. ఇటీవలే 85 కేసులు కాకినాడలో నమోదయ్యాయని గణాంకాలు చెబుతున్నాయి. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తొలినాళ్లలో చూపిన ఉత్సాహం నీరుకారిపోయిందని, ప్రస్తుతం కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న పీడీఎస్ బియ్యం అక్రమ ఎగుమతులు ఏమాత్రం తగ్గలేదని, కానీ పట్టించుకునే నాధులే కరవయ్యారని మాత్రం దీనిపై పెదవి విరుస్తున్నారు..

# చీరలు..బహుమతులు.. పుస్తకాలు

## పవన్ కు పిఠాపురం ప్రజలు ఫిదా

కాకినాడ, సెప్టెంబర 23,పిఠాపురం నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన ప్రత్యేకతను చాటుకుంటూ వస్తున్నారు. ప్రతి పండుగను ఒక వేడుకగా జరుపుకుంటున్నారు. తాజాగా దసరా ఉత్సవాలకు అమ్మవారికి చీరలు పంపించారు. పిఠాపురంలో పాదగయ క్షేత్రానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలు అక్కడ ఘనంగా జరుగుతాయి. ఆలయంలోని రాజరాజేశ్వరి అమ్మవార్లకు ప్రతిరోజు ప్రత్యేక అలంకరణలు కూడా చేస్తారు. పదో శక్తి పీఠమైన పూరుహితిక అమ్మవారికి కుంకుమార్చనలు కూడా చేస్తారు. అయితే దసరా శరన్నవరాత్రి వేడుకలకు గాను అమ్మవారిని అలంకరించేందుకు 22 చీరలను ప్రత్యేకంగా పంపారు. ఈ దేవీ నవరాత్రుల్లో ఒకరోజు పవన్ వచ్చి అమ్మవారిని దర్శించే అవకాశం ఉందని ఆలయ వర్గాలు చెబుతున్నాయి.గతంలో పవన్ కళ్యాణ్ శ్రావణమాసం సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో మహిళలకు 14 వేల చీరలను అందించారు. పవన్ వదిన, ఎమ్మెల్సీ నాగబాబు భార్య పద్మజ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అప్పట్లో పాదుగయ క్షేత్రంలో ఐదు బృందాలుగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. వేలాది మంది మహిళలు ఈ సామూహిక పూజల్లో పాల్గొన్నారు. వారికి నాగబాబు భార్య పద్మజ పవన్ కళ్యాణ్ సమకూర్చిన 14000 చీరలను అందించారు. అయితే ఏకంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమ కోసం చీరలు పంపించడం పై మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.మరోవైపు పిఠాపురంలో రాఖీ పండుగ సందర్భంగా వితంతు మహిళలకు 1500 చీరలను పంపించారు పవన్ కళ్యాణ్. వివిధ కారణాలతో వైధవ్యం పొందిన మహిళలకు సోదరుడిగా అండగా నిలిచారు పవన్. సోదరుడిగా తాను ఉన్నానని భరోసా కల్పించేందుకు, నింపేందుకు పవన్ చీరలను అందజేశారు. జనసైనికులు ఇంటింటికి వెళ్లి ఈ చీరలను అప్పట్లో అందించారు. ఏపీ డిప్యూటీ సీఎం గా ఉంటూ పిఠాపురం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు పవన్ కళ్యాణ్. పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూనే.. ప్రతి వర్గానికి దగ్గర అయ్యేలా ప్రయత్నం చేస్తున్నారు.

# క్రాస్ క్లోవర్ లీఫ్ కోసం 127 ఎకరాలు

విజయవాడ, సెప్టెంబర్ 23,ఆంధ్రప్రదేశ్‌లో బందరు పోర్టు శరవేగంగా రూపుదిద్దుకుంటోంది! దీనికి అనుసంధానంగా ఉన్న జాతీయ రహదారులను విస్తరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా నేషనల్ హైవే 65, నేషనల్ హైవేలను కలుపుతూ ఒక ప్రత్యేక కూడలిని నిర్మించనున్నారు. దీనివల్ల పోర్టుకు సరుకులు చేరవేయడం సులభమవుతుంది అంటున్నారు. అంతేకాదు, తెలంగాణ నుంచి కూడా రవాణా మరింత సులువు కానుంది. ఈ ప్రాజెక్టుతో ప్రాంతీయ అభివృద్ధికి బాటలు పడనున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో మరో హైవే విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే బందరు పోర్టు త్వరలో అందుబాటులోకి రానుండటంతో.. ఆ హైవేను ఆరు వరుసలుగా విస్తరించాలని నిర్ణయించారు. అలాగే బందరు పోర్టుకు వెళ్లే రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. నేషనల్ హైవే-65, నేషనల్ హైవే-216 లను పోర్టుకు అనుసంధానం చేస్తారు. దీని కోసం 127 ఎకరాల భూమిని సేకరించనున్నారు.. భూసేకరణపై చర్చించేందుకు జిల్లా మోర్త్ అధికారులు ఢిల్లీ వెళ్లారు.మచిలీపట్నం దగ్గర నేషనల్ హైవే 65, నేషనల్ హైవే-216 రోడ్లు కలిసే చోట ఒక కూడలిని నిర్మించనున్నారు. దీని వల్ల పోర్టుకు వెళ్ళే వాహనాలకు ట్రాఫిక్ సమస్య ఉండదు. వచ్చే ఏడాది అక్టోబరు నాటికి పోర్టు నిర్మాణం పూర్తవుతుంది. ఈ కూడలి (క్రాస్ క్లోవర్ లీఫ్) త్వరగా పూర్తయితే అభివృద్ధికి మరింత ఉపయోగపడుతుంది. మచిలీపట్నం బైపాస్ వంతెన దగ్గర ఈ కూడలిని నాలుగు రింగులతో నిర్మిస్తారు. దీని వల్ల పోర్టుకు వచ్చే వాహనాలు నేరుగా వెళ్ళిపోవచ్చు. ఇతర వాహనాలతో కలిసే అవకాశం ఉండదు. దీని వలన ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. పోర్టు పూర్తయితే ఓడల రాకపోకలు పెరుగుతాయి.. ఈ సమయంలో కూడలి అందుబాటులోకి వస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు.ఈ కూడలి (జంక్షన్) నిర్మాణం కోసం మూడు గ్రామాల పరిధిలో భూమిని సేకరించనున్నారు. మొత్తం 127 ఎకరాల భూమిని సేకరిస్తారు. ఎస్ఎన్‌గొల్లపాలెంలో 94 ఎకరాలు, అరిసేపల్లిలో 27 ఎకరాలు, మాచవరంలో 5 ఎకరాల భూమిని సేకరిస్తారు. ఈ మేరకు సర్వే నంబర్లను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. వాటిని మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ (మోర్త్)కు పంపించారు. భూసేకరణ కోసం 3ఏ నోటిఫికేషన్‌ను మరో 15 రోజుల్లో ఇవ్వనున్నారు. ఈ ప్రక్రియకు దాదాపు రూ.600 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు.నేషనల్ హైవే 216 ను విస్తరిస్తే తెలంగాణకు బందరు పోర్టుతో సంబంధం ఏర్పడుతుంది. దీనివల్ల భద్రాచలం, ఖమ్మం నుండి గ్రానైట్ రాయిని పోర్టుకు ఈజీగా పంపవచ్చు. అమరావతి హాఖీఖీ దగ్గర నుంచే ఈ రహదారి వెళ్తుంది కాబట్టి రాజధానికి వెళ్లడం సులువు అవుతుంది. ట్రాఫిక్ సమస్యలు కూడా ఉండవు. నూజివీడు మామిడి పండ్లు, మల్లవల్లి పరిశ్రమల ఉత్పత్తులను తేలికగా రవాణా చేయవచ్చు. ఇది తీర ప్రాంత రహదారి. దీనివల్ల ఆక్వా ఉత్పత్తులను పోర్టుకు ఎగుమతి, దిగుమతి చేయడానికి అవకాశం ఉంటుంది. మొత్తం మీద బందరు పోర్ట్ నిర్మాణంతో హైవే విస్తరణతో పాటుగా అమరావతికి, హైదరాబాద్‌కు కనెక్టివిటీ మరింత పెరుగుతుంది అంటున్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## 'చూడు ఈ కుక్కను..': హారిస్ రౌఫ్‌కు సూర్య అదిరిపోయే కౌంటర్!

ఆసియా కప్ 2025లో భాగంగా సూపర్-4 మ్యాచ్‌లో భారత్ పాకిస్తాన్‌ను 6 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించిన తర్వాత టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చాలా సంతోషంగా కనిపించాడు. మైదానంలో ఎప్పుడూ ప్రశాంతంగా కనిపించే సూర్య.. పాకిస్తాన్ ఓటమి తర్వాత ఓ వీడియోను పోస్ట్ చేసి సంచలనం సృష్టించాడు. ఈ వీడియోలో సూర్యకుమార్ యాదవ్ తన పెంపుడు కుక్కతో సరదాగా మాట్లాడుతూ కనిపించాడు. అయితే ఈ వీడియో వచ్చిన టైమ్, సూర్య మాటలు పాక్ బౌలర్ హారిస్ రౌఫ్‌కు స్ట్రాంగ్ కౌంటర్ అని క్రికెట్ అభిమానులు భావిస్తున్నారు.సూపర్ 4 మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై సూపర్ విక్టరీ సాధించిన తర్వాత సూర్య కుమార్ యాదవ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఈ వీడియోను షేర్ చేశాడు. ఆ వీడియోలో ఒక కుక్క కనిపిస్తుంది. దానిని "ఫన్" అని సూర్య పేర్కొన్నాడు. వీడియో మొదట్లో "చూడు ఈ కుక్కను" అంటూ సూర్య కుక్కతో సరదాగా సంభాషించేందుకు ప్రయత్నిస్తాడు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది సూర్యకుమార్ యాదవ్ సరదా స్వభావాన్ని చూపిస్తున్నప్పటికీ.. హారీస్ రౌఫ్ దురుసు ప్రవర్తనకు సూర్యకుమార్ యాదవ్ ఇచ్చిన పరోక్ష సమాధానం అని అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.క్రికెట్‌లో భారత్-పాకిస్తాన్ రైవలరీని అత్యంత గొప్పగా భావిస్తారు. కానీ ఇప్పుడు రెండు దేశాల మధ్య ఎలాంటి రైవలరీ లేదని సూర్య స్పష్టం చేశాడు. దీనికి గల కారణాన్ని కూడా ఆయన వివరించారు.పాకిస్తాన్‌ను ఓడించిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. 'మీరు ఇకపై రైవలరీ గురించి అడగడం ఆపాలి. ఒకవేళ రెండు జట్లు 15-20 మ్యాచ్‌లు ఆడి, స్కోర్ లైన్ 7-7 లేదా 8-7 అయితే దాన్ని మీరు రైవలరీ అంటారు. కానీ స్కోర్ లైన్ 10-1 లేదా 13-0 అయితే, నాకు కరెక్ట్ స్టాట్స్ తెలియదు, కానీ ఇది ఇకపై రైవలరీ కాదు.' అని సూర్యకుమార్ యాదవ్ పాకిస్తాన్ గాలి తీసినంత పని చేశాడు.ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్ (45 బంతుల్లో 58) అర్ధ శతకంతో రాణించడంతో 20 ఓవర్లలో 5 వికెట్లకు 171 పరుగులు చేసింది. అయితే భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ (39 బంతుల్లో 74), శుభ్‌మన్ గిల్ (28 బంతుల్లో 47) విధ్వంసకర బ్యాటింగ్‌తో 18.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించారు. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన అభిషేక్ శర్మకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.




## భారత్‌పై పాక్ గెలవాలంటే ఆ ఇద్దరూ ఓపెనింగ్ చేయాలి: ఇమ్రాన్ ఖాన్ సెటైర్స్

ఆసియా కప్ 2025 టోర్నీలో భారత్ చేతిలో పాకిస్థాన్ రెండు సార్లు ఓడిపోవడంపై ఆ దేశ మాజీ ప్రధాని, వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ తనదైన శైలిలో స్పందించారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ)ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఓపెనర్లుగా బరిలోకి దిగితేనే పాకిస్థాన్ గెలుస్తుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు.అంతేకాకుండా పాకిస్థాన్ మాజీ ప్రధాన న్యాయమూర్తి ఖాజీ ఫాయెజ్ ఇసా, పాకిస్థాన్ ప్రధాన ఎన్నికల కమిషనర్ సికందర్ సుల్తాన్ రాజా అంపైర్లుగా ఉంటేనే ఇది సాధ్యమవుతుందన్నారు. మూడో అంపైర్‌గా ఇస్లామాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సర్ఫరాజ్ డోగర్ అయితే పాక్ విజయానికి డోకా ఉండదని పేర్కొన్నారు.ప్రస్తుతం ఇమ్రాన్ ఖాన్ జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఆసియా కప్ 2025 టోర్నీలో పాక్‌కు ఎదురైన పరాజయాలపై ఇమ్రాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆయన సొందరి అలీమా ఖాన్ మీడియాకు తెలిపారు. గతేడాది ఫిబ్రవరిలో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పీటీఐ) గెలవకుండా అసిమ్ మునీర్ కుట్ర చేశాడని ఆయన ఆరోపించారు.గత ఆదివారం జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు పాకిస్థాన్‌ను 6 వికెట్ల తేడాతో ఓడించింది. అంతకుముందు జరిగిన లీగ్ మ్యాచ్‌లో 7 వికెట్ల తడాతో చిత్తు చేసింది. ఈ రెండు మ్యాచ్‌లు కూడా ఏకపక్షంగానే ముగిసాయి. పాకిస్థాన్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. 1992లో కెప్టెన్‌గా పాకిస్థాన్‌కు ప్రపంచ కప్ అందించిన ఇమ్రాన్ ఖాన్..రాజకీయాల్లోకి వచ్చి ప్రధాని బాధ్యతలు కూడా చేపట్టారు. అయితే రెండేళ్ల క్రితం ఆయన వివిధ కేసుల్లో అరెస్ట్ అయి జైలుకు వెళ్లారు.పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ ఘటనల నేపథ్యంలో పాకిస్థాన్ ఆటగాళ్లతో భారత క్రికెటర్లు కరచాలనం చేయలేదు. దీనిపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఐసీసీకి ఫిర్యాదు చేసింది. భారత కెప్టెన్‌కు షేక్ హ్యాండ్ ఇవ్వద్దని తమ సారథికి మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ చెప్పారని ఆరోపించిన పీసీబీ.. అతన్ని తొలగించాలని, లేకుంటే టోర్నీ నుంచి తప్పుకుంటామని హెచ్చరించింది. ఐసీసీ మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చింది.ఆండీ పైక్రాఫ్ట్ ఎలాంటి తప్పిదం చేయలేదని పేర్కొంది. దాంతో యూఏఈతో మ్యాచ్‌కు ముందు పాక్ టీమ్ బాయ్‌కట్ డ్రామా ఆడింది. ఆ తర్వాత మ్యాచ్ రిఫరీ తమ ఆటగాళ్లకు క్షమాపణలు చెప్పాడని ఓ ప్రకటన చేసింది. అయితే ఈ ప్రకటనను ఐసీసీ ఖండించింది. కానీ పీసీబీ మాత్రం తమ విజయంగా ప్రకటించుకుంది.భారత్‌తో సూపర్-4 మ్యాచ్‌కు ముందు పీసీబీ ఛైర్మన్ నఖ్వీ.. పాక్ ఆటగాళ్లను కలిసారని, మ్యాచ్ సమయంలో రాజకీయ సందేశాలు ఇవ్వాలని ఆటగాళ్లకు సూచించినట్లు వార్తలు వచ్చాయి. ఈ సూచనల నేపథ్యంలో హారిస్ రౌఫ్ భారత జెట్‌ను నేలకూల్చామని, 6 జెట్ ఫ్లైట్స్‌ను పడగొట్టామని 6-0తో సైగలు చేశాడు. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్థాన్ బలగాలు భారత్‌కు చెందిన 6 జెట్ ఫ్లైట్స్‌ను కూల్చినట్లు తప్పుడు ప్రకటన చేశాడు. కానీ ఇందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటి వరకు బయటపెట్టలేదు.



## ఆ ఇద్దరిపై వేటు?.. బంగ్లాదేశ్‌తో తలపడే భారత తుది జట్టు ఇదే!

ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ పాకిస్థాన్ జట్టును సూపర్-4 మ్యాచ్‌లో చిత్తుగా ఓడించింది. ఇప్పుడు ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకోవడానికి రేపు(సెప్టెంబర్ 24) బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ కీలక మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తుది జట్టులో కొన్ని మార్పులు చేసే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ బలహీనమైన జట్టు కావడం, గత మ్యాచ్‌లో బౌలర్లు, బ్యాటర్లు కొంత ఇబ్బంది పడటంతో ఈ మార్పులు అనివార్యం కానున్నాయి. ఈ మ్యాచ్‌లో భారత తుది జట్టు ఎలా ఉండబోతోందో చూద్దాం.బంగ్లాదేశ్‌తో జరిగే మ్యాచ్‌లో అంత పెద్దగా భారీ మార్పులు ఉండకపోవచ్చు. అయితే కొన్ని వ్యూహాత్మక మార్పులు భారత్‌కు మేలు చేయవచ్చు. గత మ్యాచ్‌లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా తన స్థాయికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్ లో 4 ఓవర్లలో 45 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఈ టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన 3 మ్యాచ్‌లలో 11 ఓవర్లలో 92 పరుగులు ఇచ్చి కేవలం 3 వికెట్లు మాత్రమే తీశాడు. కాబట్టి బుమ్రా స్థానంలో టీమిండియా నంబర్ వన్ టీ20 బౌలర్ అయిన అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం లభించవచ్చు. అలాగే వికెట్ కీపర్, బ్యాటర్ సంజు శాంసన్ బ్యాటింగ్‌లో ఇబ్బందులు పడుతున్నాడు. పాకిస్తాన్‌పై 17 బంతుల్లో కేవలం 13 పరుగులు మాత్రమే చేశాడు. ఈ నేపథ్యంలో సంజు శాంసన్ స్థానంలో జితేష్ శర్మకు అవకాశం ఇవ్వొచ్చు.అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, సంజు శాంసన్ / జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా / అర్ష్‌దీప్ సింగ్.




## బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ ముందు హాజరైన యువరాజ్ సింగ్

న్యూఢిల్లీ: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌తో లింకున్న మనీ ల్యాండరింగ్ కేసులో ఇవాళ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ హాజరయ్యాడు. బెట్టింగ్ యాప్ 1లీఃవబి కేసులో దర్యాప్తు కొనసాగుతున్న విషయం తెలిసిందే. 43 ఏళ్ల యువీ తెలుపు రంగు టీషర్ట్, పాంట్‌లో ఈడీ ఆఫీసుకు వచ్చాడు. సెంట్రల్ ఢిల్లీలో ఉన్న ఈడీ కార్యాలయానికి 12 గంటలకు చేరుకున్నాడు. తన లీగల్ బృందంతో యువీ ఈడీ ఆఫీసుకు వెళ్లాడు. మాజీ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. పీఎంఎల్‌ఏ కేసులో యువీని ప్రశ్నించారు. ఇదే కేసులో ఇన్‌ఫ్లుయెన్సర్ అన్వేషి జైన్ కూడా ఇవాళ ఈడీ ముందు హాజరయ్యాడు.ఇప్పటికే ఈ కేసులో మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్, రాబిన్ ఊతప్పలను ఈడీ ప్రశ్నించింది. టీఎంసీ మాజీ ఎంపీ, నటుడు మిథున్ చక్రవర్తి, బెంగాలీ నటుగు అన్‌కుష్ హజ్రాలను కూడా కొన్ని వారాల క్రితమే ఈడీ విచారణ చేపట్టింది.బెట్టింగ్ యాప్ కేసులో బుధవారం ఫిల్మ్ స్టార్ సోనూ సూద్‌ను కూడా ఈడీ విచారించనున్నది. 1లీఃవబి బెట్టింగ్ యాప్ ద్వారా కోట్లల్లో స్కామ్ చేసి ప్రజల్ని మోసం చేస్తున్నారని ఈడీ ఆరోపిస్తున్నది. పన్నులు కట్టకుండా ఎగవేస్తున్నారని ఈడీ పేర్కొన్నది. 1లీఃవబి బెట్టింగ్ యాప్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్నది. ఆ బుక్‌మేకర్ సంస్థ సుమారు 18 ఏళ్లుగా బెట్టింగ్ ఇండస్ట్రీలో వ్యాపారం చేస్తున్నది.కస్టమర్లు వేల రకాల క్రీడలపై బెట్టింగ్ పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఆ కంపెనీకి చెందిన వెబ్‌సైట్ , యాప్ దాదాపు 70 భాషల్లో అందుబాటులో ఉంటుంది. బెట్టింగ్ యాప్ కేసులో మరికొంత మంది క్రీడాకారులు, మూవీ నటులు, ఆన్‌లైన్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, సెలబ్రిటీలను ప్రశ్నించనున్నారు.



## సెహ్వాగ్‌తో లైవ్ చాట్‌లో.. పాక్ బౌలర్ల పరువు తీసిన అభిషేక్ శర్మ




దుబాయ్: పాకిస్థాన్ బౌలర్ల పరువు తీశాడు అభిషేక్ శర్మ. సోనీ లైవ్ ఛానల్‌లో వీరేంద్ర సెహ్వాగ్‌తో చాట్ చేస్తున్న సమయంలో అభిషేక్ శర్మ కొన్ని కామెంట్స్ చేశారు. ఆసియాకప్‌లో పాకిస్థాన్‌తో జరిగిన సూపర్ ఫోర్ మ్యాచ్‌లో అభిషేక్ శరవేగంగా 74 రన్స్ చేసిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో హరీశ్ రౌఫ్, షాహీన్ షా అఫ్రిది లాంటి బౌలర్లను అభిషేక్ చితక్కొట్టాడు. ఎటువంటి తడబాటు లేకుండానే ఆ బౌలర్లను కొట్టేశాడు అభిషేక్. అయితే సోనీ స్పోర్ట్స్ చాటింగ్‌లో అతను ఆసక్తికరమైన కామెంట్ చేశారు. వీరేంద్ర సెహ్వాగ్ లాంటి బ్యాటర్ ఎదుర్కొన్న బౌలర్లు ప్రస్తుతం పాకిస్థాన్ జట్టులో లేరని అభిషేక్ అన్నాడు. అందుకే పాక్ బౌలర్లు తన దూకుడును అడ్డుకోలేకపోయినట్లు చెప్పాడు. పాకిస్థాన్ జట్టులో గతంలో ఉన్నట్లు ఉత్తమ బౌలర్లు లేరని, వీరేంద్ర సెహ్వాగ్ ఎదుర్కొన్న లాంటి బౌలర్లు ఇప్పుడు లేరని అభిషేక్ పేర్కొన్నాడు. వీరూ కొట్టినటువంటి బౌలర్లు ఇప్పుడు తనకేమీ కనిపించడం లేదన్నాడు.ఆ ఛాటింగ్ సమయంలో వీరేంద్ర సెహ్వాగ్ ఓ సూచన చేశాడు. 50, 70 రన్స్ చేసిన సమయంలో.. ఆ స్కోర్లను సెంచరీలుగా మార్చుకోవాలని అభిషేక్‌కు సలహా ఇచ్చాడు. భవిష్యత్తులో ఏదో సందర్భంలో సెంచరీ చేయలేకపోయామే అన్న బాధ కలుగుతుందని సెహ్వాగ్ అన్నాడు. 70 స్కోర్ చేసినప్పుడు, 100 మిస్ కావొద్దు అని సునీల్ గవాస్కర్ చెప్పాడని వీరూ గుర్తు చేశాడు. రిటైర్ అయిన తర్వాత 70, 80 రన్స్ స్కోరు చేసిన ఇన్నింగ్స్ గుర్తు వస్తుంటాయని, ఒకవేళ ఆ ఇన్నింగ్స్‌లను సెంచరీగా మలిస్తే కెరీర్ అద్భుతంగా ఉంటుందని, ఎందుకంటే అవకాశాలు మళ్లీ మళ్లీ రావు అని సెహ్వాగ్ అన్నాడు. బాగా ఆడుతున్న రోజు, నాటౌట్‌గా ఉండేందుకు ప్రయత్నించాలని, అదే ఉత్తమం అని అభిషేక్‌తో సెమ్వాగ్ చెప్పాడు.

## బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా సౌరవ్ గంగూలీ

కోల్‌కతా: బెంగాల్ క్రికెట్ సంఘం ( క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్) అధ్యక్షుడిగా మరోసారి టీమిండియా మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీఎన్నికయ్యారు. సీఏబీ 94వ వార్షిక జనరల్ సమావేశాల్లో సౌరవ్ గంగూలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఆరేళ్ల తర్వాత మళ్లీ గంగూలీ బెంగాల్ క్రికెట్‌లో కీలక పాత్ర పోషించనున్నారు. గతంలో బెంగాల్ టైగర్ సౌరవ్ 2015 నుంచి 2019 వరకు రాష్ట్ర క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా చేశారు. సోదరుడు స్నేహాశిశ్ గంగూలీ స్థానంలో సౌరవ్ గంగూలీ బాధ్యతలు స్వీకరించనున్నారు. సీఏబీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీతో పాటు ఇతర కీలక పదవులకు కూడా అపాయింట్‌మెంట్ జరిగింది. సౌరవ్ గంగూలీ ఎన్నికపై సీఏబీ ఎలక్టోరల్ ఆఫీసర్ సుశాంత్ రంజన్ ఉపాధ్యాయ ప్రకటన చేశారు. స్నేహాశిశ్ గంగూలీ మూడేళ్ల పాటు అధ్యక్షుడిగా చేశారు.టీమిండియాకు సౌరవ్ గంగూలీ సారథ్య బాధ్యతలు నిర్వర్తించాడు. 2019 నుంచి 2022 వరకు బీసీసీఐ అధ్యక్షుడిగా చేశారు. ఐసీసీ మెన్స్ క్రికెట్ కమిటీలో కీలక పదవిలో చేశారు. మళ్లీ బెంగాల్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల సౌరవ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో ప్రేక్షకుల కెపాసిటీ పెంచేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సౌరవ్ చెప్పారు. వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్డ్‌కప్‌కు కూడా ప్రియార్టీ ఇవ్వనున్నట్లు తెలిపారు.




# కాఫీ , టీ...ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మంచిదో తెలుసా..?



ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందికి ఉదయం లేవగానే కావాల్సింది ఒక కప్పు వేడివేడి పానీయం. కొందరు కాఫీ లేకుండా రోజు మొదలుపెట్టలేరు, మరికొందరు టీ తో రోజుకు శ్రీకారం చుడతారు. అయితే, ఈ రెండు పానీయాల్లో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరమైనది? ఈ ప్రశ్న తరచుగా చర్చకు వస్తుంది. రెండింటికీ వాటివైన ప్రత్యేకతలు, ఆరోగ్య ప్రయోజనాలు, కొన్ని పరిమితులు ఉన్నాయి. వాటిని లోతుగా పరిశీలిద్దాం. కాఫీ: కెఫిన్ ఏకాగ్రతను పెంచి, అలసటను తగ్గిస్తుంది. వ్యాయామం చేసే ముందు కాఫీ తాగడం వల్ల శారీరక పనితీరు మెరుగుపడుతుంది.కాఫీలో క్లోరోజెనిక్ యాసిడ్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి.టైప్ 2 డయాబెటిస్, పార్కిన్సన్ వ్యాధి, లివర్ వ్యాధులు, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో కాఫీ సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి.పరిమితులు: సాయంత్రం వేళల్లో లేదా నిద్రకు ముందు కాఫీ తాగితే నిద్రకు భంగం కలగవచ్చు.అధిక కెఫిన్ ఆందోళన, గుండె దడకు కారణం కావచ్చు. కొంతమందికి కాఫీ వల్ల ఎసిడిటీ లేదా కడుపులో మంట రావచ్చు. టీ: టీలో ముఖ్యంగా గ్రీన్ టీ, బ్లాక్ టీలలో ఫ్లేవనాయిడ్లు, కేటెచిన్లు వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఎల్-థియానిన్ ఒత్తిడిని తగ్గించి, మెదడులో ఆల్ఫా తరంగాలను పెంచి ప్రశాంతతను కలిగిస్తుంది. టీ క్రమం తప్పకుండా తాగడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. టీలోని కొన్ని సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పరిమితులు: భోజనంతో పాటు టీ తాగితే శరీరంలో ఐరన్ శోషణకు ఆటంకం కలగవచ్చు. తక్కువ మొత్తంలో ఉన్నప్పటికీ, కొంతమందికి టీలోని కెఫిన్ కూడా నిద్రలేమికి కారణం కావచ్చు. నిజానికి, ఏది “మంచిది” అనేది మీ వ్యక్తిగత ఆరోగ్య లక్ష్యాలు, సున్నితత్వంపై ఆధారపడి ఉంటుంది.మీరు తక్షణ ఉత్సాహం, ఏకాగ్రత కోరుకుంటే, కాఫీ మంచి ఎంపిక.మీరు ప్రశాంతత, దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలు, తక్కువ కెఫిన్ కోరుకుంటే, టీ ఉత్తమమైనది. చివరి మాట: రెండూ కూడా మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి ప్రయోజనకరమైనవే. చక్కెర, క్రీములు లేదా పాలు ఎక్కువగా కలపకుండా ఉండటం ముఖ్యం, ఎందుకంటే ఇవి వాటి ఆరోగ్య ప్రయోజనాలను తగ్గించవచ్చు. మీ ఆరోగ్య అవసరాలు, రుచి ప్రాధాన్యతలను బట్టి మీ రోజువారీ పానీయాన్ని ఎంచుకోండి. గుర్తుంచుకోండి, ఆరోగ్యం అనేది కేవలం ఒక పానీయంపై ఆధారపడి ఉండదు, సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, తగినంత నిద్ర కూడా అవసరం!

# వయసు పెరిగినా కంటి చూపు తగ్గకుండా ఉండాలా.. ఈ చిట్కాలు పాటించండి



వయసు పెరిగే కొద్దీ మన కంటి చూపు మందగిస్తుంటుంది. ముఖ్యంగా సమీప వస్తువులు స్పష్టంగా కనపడకపోవడం, కంటి శుక్లం , రెటీనా మధ్య భాగం దెబ్బతినడం వంటివి సాధారణంగా వృద్ధాప్యంలో వచ్చే సమస్యలు. ఇంకా మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు కూడా కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. అయితే, కొన్ని అలవాట్లు పాటిస్తే వృద్ధాప్యం వచ్చినా కంటి చూపును కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..పోషకాల ఆహారంవిటమిన్ ం, అ, ఇ, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు, అలాగే పోషకాలు ఉన్న ఆహారాలు కంటికి చాలా ఉపయోగపడతాయి. ఈ పోషకాలు ఆక్సిడేషన్ (శరీరంలో హాని కలిగించే ప్రాసెస్)ను తగ్గించి, రెటీనా ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకే ఆకుకూరలు, చేపలు, క్యారెట్, గింజలు ఎక్కువగా తినడం మంచిది.నీరు తగినంత నీరు తాగితే కళ్ళు తేమగా ఉంటాయి. ఇది డ్రై ఐ సింద్రోమ్ (కళ్ళు ఎండిపోయి అసౌకర్యం కలిగించటం)ను తగ్గిస్తుంది. ఇది వృద్ధాప్యంలో చాలా సాధారణం. కాబట్టి, ఎక్కువగా నీరు తాగుతూ ఆరోగ్యంగా ఉండండి.స్క్రీన్ ఎక్కువగా చూడండి కంప్యూటర్, ఫోన్ స్క్రీన్ ఎక్కువగా చూస్తే కళ్ళు అలసిపోతాయి. అందుకే 20-20-20 నియమం పాటించండి. అంటే ప్రతి 20 నిమిషాలకి 20 అడుగుల దూరంలో ఉన్న దేనినైనా 20 సెకన్ల పాటు చూడండి. ఇది కంటి ఒత్తిడిని తగ్గిస్తుంది.ఎ వ్యాధులను నియంత్రించండి మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులను నియంత్రించండి. ఈ వ్యాధులు కంటి రక్తనాళాలకు హాని కలిగించి చూపు కోల్పోవడానికి కారణం అవుతాయి. కాబట్టి మీ చక్కెర, రక్తపోటును తరచూ తనిఖీ చేయించుకుని డాక్టర్ చెప్పిన మందులు సరిగా తీసుకోండి.సరైన వెలుతురు పుస్తకం చదవడం, పని చేయడం వంటి వాటికి తగినంత వెలుతురు ఉండాలి. తక్కువ వెలుతురులో పని చేస్తే కళ్ళ మీద ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, వెలుతురు ఉన్న ప్లేస్‌లో పని చేయండి.వ్యాయామం చేయండి శరీరం ఆరోగ్యంగా ఉండటం కంటి ఆరోగ్యానికి కూడా మంచిది. అలాగే కంటికి సంబంధించిన కొన్ని ప్రత్యేక వ్యాయామాలు కూడా చేయడం వల్ల కంటి శక్తి మెరుగుపడుతుంది. మొత్తానికి, పాటిస్తే వయసు పెరిగినా మీ కంటి చూపును దెబ్బతీయకుండా రక్షించుకోవచ్చు.

# ఈ 5 హెర్బల్ డ్రింక్స్ తాగడం వల్ల బరువు తగ్గవచ్చు..



ఈ రోజుల్లో చాలా మంది ఫిట్‌గా ఉండాలని కోరుకుంటున్నారు. అందుకోసం కొంతమంది జిమ్‌కి వెళ్తుంటే, ఇంకొందరు డైటింగ్ చేస్తుంటారు. కానీ ఇంట్లోనే ఉన్న కొన్ని ఆహార పదార్థాలతో తయారయ్యే కొన్ని పానీయాలు కూడా బరువు తగ్గించడంలో సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. సరైన ఆహారం, వ్యాయామం తోపాటు వీటిని తిసుకుంటే ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, బరువు తగ్గవచ్చని అంటున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..నిమ్మకాయ నీరు నిమ్మకాయ నీరు ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉన్న విటమిన్ అ శరీరంలో జీవక్రియను మెరుగుపరుస్తుంది. రోజుకోసారి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో నిమ్మకాయ నీరు తాగితే బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు.తేనె కలిపిన నిమ్మకాయ నీరు నిమ్మకాయ నీటిలో తేనె కలిపి తాగితే మంచి ఫలితం ఉంటుంది. ముఖ్యంగా రాత్రి భోజనం తరువాత తాగితే ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.కొత్తిమీర నీరు కొత్తిమీర నీరు ఆకలిని నియంత్రించడంలో, జీర్ణాన్ని మెరుగుపరచడంలో ఉపయోగపడుతుంది. ఒక కప్పు నీటిని మరిగించి అందులో కొత్తిమీర వేసి 10 నిమిషాలు మరిగించాలి. తర్వాత ఫిల్టర్ చేసుకొని తాగవచ్చని నిపుణులు చెబుతున్నారు.దాల్చిన చెక్క నీరు దాల్చిన చెక్క శరీరంలో చక్కెర స్థాయిని సమతుల్యంలో ఉంచుతుంది. రాత్రి పడుకునే ముందు ఈ నీటిని తాగితే శరీరంలో మేలైన మార్పులు వస్తాయి. ముఖ్యంగా బరువు తగ్గడంలో సహాయపడుతుంది.జీలకర్ర నీరు జీలకర్ర నీరు శరీరానికి చాలా మంచిది. ఇది టాక్సిన్స్‌ను బయటికి పంపిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగితే మంచి ఫలితం ఉంటుంది. బరువు తగ్గడానికీ సహాయపడుతుంది.

# పాలు.. పండ్లు కలిపి తింటున్నారా.. ఈ ముఖ్యమైన విషయాలు తెలుసుకోండి..



పాలలో ప్రోటీన్, కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. మరోవైపు పండ్లలో ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కానీ ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదేనా? ఈ విషయంపై నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..పాలు.. పండ్లు కలిపి తింటున్నారా.. ఈ ముఖ్యమైన విషయాలు తెలుసుకోండి..పాలు, పండ్లు రెండూ ఆరోగ్యానికి మంచివే. పాలలో ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు ఉంటాయి. అలాగే పండ్లలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు ఉన్నాయి. కానీ ఈ రెండింటినీ కలిపి తినడం ఆరోగ్యానికి మంచిదేనా? ఈ విషయంపై నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం..జీర్ణ సమస్యలు పండ్లు త్వరగా జీర్ణమవుతాయి. కానీ పాలు జీర్ణం కావడానికి టైం పడుతుంది. ఈ రెండూ కలిపి తింటే, జీర్ణక్రియ మందగిస్తుంది. ఫలితంగా కొంతమందికి కడుపు ఉబ్బరం, గ్యాస్, అసౌకర్యం కలగొచ్చు. కాబట్టి, ఈ రెండింటినీ కలిపి తినడం ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.విష పదార్థాలు ఆయుర్వేదం ప్రకారం, పుల్లని పండ్లు (నారింజ, స్ట్రాబెర్రీలు వంటివి) పాలతో కలిపి తినడం మంచిది కాదు. ఈ రెండింటినీ కలిపి తినడం వల్ల శరీరంలో విష పదార్థాలుగా మారుతాయి. దీని వలన అలసటగా అనిపించడం, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటి సమస్యలు కూడా వస్తాయి.చర్మ సమస్యలుపాలు పండ్లూ కలిపి తినడం వల్ల జీర్ణం సరిగా కాకపోతే, ముఖంపై మొటిమలు, దద్దుర్లు, చర్మం ఉప్పుగా మారటం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి, వీటిని ఎప్పుడూ కలిపి తినకూడదు.ఏం చేయాలి?పాలు, పండ్లను వేర్వేరుగా తినడం మంచిది. మధ్యలో కనీసం 30 నిమిషాల గ్యాప్ ఉండాలి.కలిపి తినాలంటే మామిడి లేదా అరటిపండ్లతో పాలను తీసుకోవచ్చు.పాలను బాగా మరిగించి, చల్లబర్చిన తర్వాత తీసుకుంటే మంచిది.పాలూ, పండ్లూ ఆరోగ్యానికి మంచివే కానీ కలిపి తినేటప్పుడు జాగ్రత్త అవసరం.

# పాలను ఇలా మరిగిస్తే.. ఆరోగ్యానికి ముప్పు తప్పదు..



పాలు ఆరోగ్యానికి మంచివి. వీటిని ఎక్కువగా మరిగించి తాగుతారు. అయితే, పొరపాటున కూడా ఈ లోహపు పాత్రలలో పాలు మరిగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పాలు విషపూరితంగా మారే అవకాశం ఉందని అంటున్నారు.నేటి కాలంలో ప్రజలు తమ ఇళ్లలో రాగి, ఇత్తడి వంటి అనేక రకాల లోహ పాత్రలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అయితే, పొరపాటున కూడా ఈ పాత్రలలో పాలు మరిగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పాలు విషపూరితంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. పాలను ఏ పాత్రలలో మరిగించడం ప్రమాదకరమో, ఏ పాత్రలలో మరిగించడం సురక్షితమో ఇప్పుడు తెలుసుకుందాం..రాగి పాత్రలు రాగి పాత్రలో నిల్వ చేసిన నీరు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ పాలు లేదా పాల ఉత్పత్తులను పొరపాటున కూడా రాగి పాత్రలో ఉడికించకూడదు లేదా నిల్వ చేయకూడదు. పాలను రాగిలో వేడి చేసిన వెంటనే, అది పాలలో కరగడం ప్రారంభమవుతుంది. దీనివల్ల పాలు విషపూరితంగా మారుతాయి. ఇత్తడి పాత్రలు ఇత్తడి పాత్రలు చాలా మందికి సంప్రదాయంగా ఇష్టమైనవే. కానీ ఇందులో లోపలి పొర (టిన్ లైనింగ్) లేకపోతే, దాని లోహం నేరుగా పాలతో రియాక్ట్ అవుతుంది. దీని వల్ల పాలు త్వరగా పాడవుతాయి. ఆరోగ్యానికి హానికరంగా మారుతాయి.అల్యూమినియం పాత్రలు అల్యూమినియం పాత్రలు రోజువారీ వంటలో ఎక్కువగా వాడతారు. కానీ ఇందులో ఎక్కువసేపు పాలు మరిగిస్తే అల్యూమినియం పాలలోకి చేరి అది తినేవారికి నెమ్మదిగా నష్టాన్ని కలిగిస్తుంది. ఇది అల్జీమర్స్ వంటి మెదడు సంబంధిత సమస్యలకు కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. నాణ్యత లేని స్టీల్ పాత్రలు చౌకగా దొరికే స్టీల్ పాత్రలు ఫుడ్ గ్రేడ్ కాకపోతే అందులో ఉండే లోహాలు వేడికి లొంగి పాలలోకి కలిసే ప్రమాదం ఉంది. దీని వల్ల పాలు విషపూరితంగా మారుతాయి. గాజు పాత్రలు గాజు రసాయనాలతో రియాక్ట్ కావు. అందుకే గాజు పాత్రలలో పాలను ఉడికించడం పూర్తిగా సురక్షితం. కానీ గాజు పగిలే అవకాశం ఎక్కువగా ఉండటం వల్ల జాగ్రత్తగా వాడాలి.స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు అధిక నాణ్యత గల స్టెయిన్‌లెస్ స్టీల్ పాలను మరిగించడానికి చాలా సురక్షితమైనది. ఇది మానవ ఆరోగ్యానికి హాని కలిగించదు, వాడటానికి కూడా సులభంగా ఉంటుంది.

# ఈ పువ్వు మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్య ఔషధం..



డయాబెటిస్ అనేది ఒక సాధారణ ఆరోగ్య సమస్య. ఈ వ్యాధిని మధుమేహం లేదా షుగర్ వ్యాధి అని కూడా అంటారు. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. ఇది సాధారణంగా ప్యాంక్రియాస్ సరిగ్గా ఇన్సులిన్ ఉత్పత్తి చేయలేకపోవడం వల్ల లేదా శరీరం ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించలేకపోవడం వల్ల వస్తుంది. నేటి కాలంలో చిన్న పిల్లలు మొదలుకుని పెద్దలవరకు చాలా మంది ఈ చక్కెర వ్యాధితో బాధపడుతున్నారు. దీని కోసం కొంతమంది మందులు వాడతారు. మరికొందరు ఇన్సులిన్ తీసుకుంటారు. కానీ, అరటి పువ్వు డయాబెటిస్‌కు ఒక అద్భుతంలా పనిచేస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.అరటి పువ్వు మధుమేహానికి దివ్య ఔషధమని అంటున్నారు. దీని నుండి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. అరటి పువ్వులు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయని, దీనిలోని ఫైబర్ ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తుందని అంటున్నారు. దీని కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యంగా ఉంటాయని చెబుతున్నారు.అరటి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని నివారిస్తాయి. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు కూడా తగ్గుతాయి. అరటి పువ్వులో మెగ్నీషియం చాలా సమృద్ధిగా ఉంటుంది. మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. ఇవి మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడతాయి. అంతేకాకుండా, ఇందులో ఉండే విటమిన్లు ఎ, సి, పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. కాలానుగుణ వ్యాధులను నివారిస్తాయి. ఇది శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.


# ఉదయాన్నే ఇవి తింటున్నారా.. జాగ్రత్త..

ఉదయాన్నే అల్పాహారం తినడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన అల్పాహారంతో మీ రోజును ప్రారంభించాలి. సరైన పోషకాలు లేని అల్పాహారం తీసుకుంటే రోజంతా అలసటగా ఉంటుంది. ఆరోగ్యంపై చెడు ప్రభావం పడుతుంది. కాబట్టి, అల్పాహారంను సమతుల్యంగా ఎంచుకోవాలి. అలా కాకుండా ఉదయాన్నే వీటిని తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..పాలతో తృణధాన్యాలు చాలా మంది పాలలో తృణధాన్యాలు వేసుకోని తింటుంటారు. వీటిని ఆరోగ్యానికి మంచివిగా భావిస్తారు. కానీ ఇలా తినడం మంచిది కాదు. ఎందుకంటే తృణధాన్యాలలో చక్కెర ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర స్థాయిని ఒక్కసారిగా పెంచేస్తుంది. దీని వల్ల త్వరగా ఆకలేస్తుంది, అంతే కాదు దీర్ఘకాలంలో మధుమేహం వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది.బ్రెడ్ చాలామంది బ్రెడ్ మంచిదని అల్పాహారంగా దీనిని తీసుకుంటుంటారు. కానీ, ఇది జీర్ణ సమస్యలను తెస్తుంది. బ్రెడ్ ఎక్కువగా ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్ కాబట్టి ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తేలా చేస్తుంది. పైగా దీన్ని తిన్న తర్వాత త్వరగా ఆకలేస్తుంది.బాగెల్స్ బాగెల్స్ కూడా ప్రాసెస్ చేసిన పిండితో తయారవుతాయి. వీటిలో ఫైబర్ లేకపోవడంతో శరీరానికి అవసరమైన పోషకాలు అందవు. అల్పాహారంగా తింటే రక్తంలో చక్కెర మితిమీరినంతగా పెరగొచ్చు. దాంతో పాటు రోజంతా మళ్లీ మళ్లీ తినాలనిపిస్తుంది.ఫ్రూట్ జ్యూస్ చాలా మంది అల్పాహారంగా ఫ్రూట్ జ్యూసులు తీసుకుంటారు. అయితే, చాలా పండ్ల రసాల్లో చక్కెర శాతం అధికంగా ఉంటుంది. పైగా, పండ్లను రసం చేసేటప్పుడు వాటిలో ఉండే ఫైబర్ పోతుంది. ఫైబర్ లేకపోతే, జ్యూస్ తాగిన వెంటనే రక్తంలో చక్కెర పెరుగుతుంది. దీని బదులు తాజా పండ్లు తినడం మంచిది.ఆరోగ్యంగా అనిపించే ప్రతి అల్పాహారం నిజంగా మంచిదే అని అనుకోవద్దు. పోషకాలు సమతుల్యంగా ఉండేలా, జీర్ణశక్తికి అనుకూలంగా ఉండేలా అల్పాహారాన్ని ఎంచుకోవాలి. ఉదయం మీరు ఏమి తింటే అది మీ ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది. కాబట్టి, జాగ్రత్తగా ఆలోచించి తినండి.




శ్రీచక్ర

బుధవారం సెప్టెంబర్ 24 2025




# రామ్ లిరిక్స్.. ఎంతో క్యూట్ గా పాడిన భాగ్యశ్రీ!



యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే గురించి ఎంత చెప్పినా తక్కువే. యూత్ కలల రాణిగా మారిన అమ్మడు.. మాస్ మహారాజా రవితేజ మిస్టర్ బచ్చన్ మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. సినిమాలో యాక్టింగ్, గ్లామర్ కు అంతా ఫిదా అయ్యారు. తెలుగులో డెబ్యూ మూవీతోనే యువతలో స్పెషల్ క్రేజ్ ఆమె సొంతమైందనే చెప్పాలి. సినిమా అనుకున్నట్లు రాణించకపోయినా.. భాగ్యశ్రీకి ఫేమ్ మాత్రం మామూలుగా రాలేదు. వరుస ఆఫర్స్ ఆమె సొంతమయ్యాయి. రీసెంట్ గా టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ లీడ్ రోల్ లో వచ్చిన కింగ్ డమ్ లో నటించింది అమ్మడు. కానీ సినిమాలో చేసిన రోల్ కు అంతగా ప్రాధాన్యత లేకపోవడంతో భాగ్యశ్రీ బోర్సేకు కలిసి రాలేదు. ఇప్పుడు ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేనితో ఆంధ్రా కింగ్ తాలూకా మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీ ఫేమ్ పి.మహేష్ బాబు దర్శకత్వంలో భాగ్యశ్రీ ఫిమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కాలేజీ అమ్మాయిగా కనిపించనుండగా.. ఇప్పటికే ఆమెకు సంబంధించిన లుక్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. అయితే ఆ సినిమాకు గాను.. రామ్ తనలోని రైటర్ ను పరిచయం చేశారు. 'నువ్వుంటే చాలే' పాటకు లిరిక్స్ అందించగా.. వివేక్, మెర్విన్ ట్యూన్ కంపోజ్ చేశారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ ఆ సాంగ్.. పాడగా ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలిచింది. మ్యూజిక్ లవర్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. ట్రెండింగ్ లో కూడా నిలిచింది. ఇప్పుడు ఆ పాటను భాగ్యశ్రీ బోర్సే పాడారు. బ్యాక్ గ్రౌండ్ లో ఆ బ్లాక్ బస్టర్ మెలోడీ సాంగ్ ప్లే అవుతుంటే.. లిరిక్స్ ను ఎంతో అందంగా ఆలపించింది. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సో క్యూట్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ముద్దుముద్దుగా పాడిందని చెబుతున్నారు. అదే సమయంలో రామ్ లిరిక్స్ రాసిన సాంగ్ ను భాగ్యశ్రీ ఆలపించడం గమనార్హం. మొత్తానికి ఈ మ్యాటర్ కూడా నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఎందుకంటే రామ్, భాగ్యశ్రీ రిలేషన్ షిప్ లో ఉన్నట్లు కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. దానిపై ఇప్పటి వరకు ఇద్దరూ ఎక్కడా స్పందించి క్లారిటీ ఇవ్వలేదు. ఓసారి భాగ్యశ్రీ పరోక్షంగా రెస్పాండ్ అయ్యారు.



# అభిమానుల కోరిక.. ప్రభాస్ ఏమంటాడో?

'కల్కి 2' నుంచి బాలీవుడ్ నటి దీపికా పదుకొణే నిష్క్రమించిన సంగతి తెలిసిందే. దీంతో అమ్మడు పోషించిన తులసి పాత్రను ఏ నటితో భర్తీ చేస్తారు? అన్నది ఆసక్తికరంగా మారింది. పాన్ ఇండియా ప్రాజెక్ట్ కాబట్టి ఏ నటిని తీసుకున్నా ఆ రేంజ్ నటినే తీసుకోవాలి. కొత్త వారిని తీసుకునే పరిస్థితి లేదు. అలా చూసుకుంటే బాలీవుడ్ నటీమ ణులే కనిపిస్తున్నారు. కానీ మేకర్స్ మాత్రం ఈసారి వాళ్లకంటే బాగా తెలిసిన వారికే ఛాన్స్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది పూర్తిగా దర్శకుడు నాగ్ అశ్విన్ నిర్ణయం మీదనే ఆధారపడి ఉంది.ఈ ప్రాజెక్ట్ కి కర్త, కర్మ, క్రియ అన్నీ ఆయనే. హీరో..నిర్మాత ముఖ్యమే అయినా ఇద్దరు నాగీని దాటి వెళ్లరు. ఆయన మాట కాదనలేరు. కాబట్టి ఏ హీరోయిన్ ని ఎంపిక చేయాలి? అన్నది అతడి నిర్ణయమే. పైగా ఇలాంటి విషయాల్లో ప్రభాస్ కూడా పెద్దగా కల్పించుకోడు. మేకర్స్ నిర్ణయానికే కట్టుబడి పని చేస్తారు. కానీ ఈ సినిమా హీరోయిన్ విషయంలో మాత్రం డార్లింగ్ చొరవ తీసుకుంటేనే బాగుంటుది? అన్న అభిప్రాయం అభిమానుల నుంచి వ్యక్తమవుతోంది. అనుష్క ఓ ఆప్షన్: ప్రభాస్ కి పర్ఫెక్ట్ జోడీగా అనుష్క శెట్టి మాత్రమే సరితూగుతుందని ఇంకెవ్వరు సాటి రాలేరని..ఈ నేపథ్యంలో ఆమెనే తీసుకుంటే బాగుంటుందని ఫ్యాన్స్ కోరుతున్నారు. సినిమాలో సుమతి పాత్ర కూడా గర్భవతిగా కనిపి స్తుంది. ప్రస్తుతం అనుష్క రూపంలో కొన్ని రకాల మార్పులున్న నేపథ్యంలో సుమతి పాత్రకు పక్కాగా సరిపో తుందంటున్నారు. 'బాహుబలి' సినిమాతో పాన్ ఇండియాలో కూడా ఆమెకు గుర్తింపు ఉండటంతో ఆమెని మించిన నటిని



వెతకడం అంటే? సమయం వృదాగానే భావిస్తున్నారు. డార్లింగ్ మాట కాదంటరా: కానీ ఇక్కడ అనుష్క ఎంటర్ అవ్వాలంటే రెండు జరగాలి. ఒకటి నాగీ ఆమె విషయంలో పూర్తి సంతృప్తిగా ఉండి పిలివగలగాలి. అలా కాకపోతే? ప్రభాస్ అనుష్క పేరును సజ్జెస్ట్ చేయాలి. డార్లింగ్ రికమండీషన్ అంటే నాగీ కూడా అంత తేలిగ్గా కొట్టి పారేయలేరు. తాను కూడా పరిశీలనలోకి తీసుకుంటారు. అవసరమైతే లుక్ టెస్టులు చేసి అన్ని రకాలుగా ఫిట్ అనుకుంటే? తీసుకొవొచ్చు. లేదా హోల్డ్ లో పెట్టొచ్చు. ఎవరు సెట్ కాని పరిస్థితుల్లో అనుష్కను మళ్లీ పున:పరిశీలన చేసి తీసుకునే అవకాశం ఉంటుంది.

# కాంతార చాప్టర్ 1 ట్రైలర్: మరో ప్రపంచంలో ఈశ్వర రూపం




దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాంతార సినిమా 400 కోట్లతో పాన్ ఇండియా లెవెల్లో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇక ఆ తర్వాత అదే కథను కొనసాగిస్తూ రిషబ్ శెట్టి కాంతార ప్రపంచాన్ని మరింత లోతుగా కొత్త రహస్యాలను చూపించబోతున్నట్టుకు అర్ధమవుతుంది. కాంతార చాప్టర్ 1గా రానున్న కొత్త సినిమా మీద ప్రేక్షకుల్లో అంచనాలు గట్టిగానే ఉన్నాయి. మొదటి భాగం ఊహించని విజయం సాధించడంతో ఈసారి ఏ రేంజ్‌లో చూపిస్తాడోనని అభిమానులందరూ వెయిటింగ్‌లో ఉన్నారు. ఇక లేటెస్ట్ గా రిలీజ్ అయిన ట్రైలర్ మాత్రం ఆ అంచనాలకు రెట్టింపు క్రేజ్ తెచ్చిపెట్టింది. దాదాపు మూడు నిమిషాల నిడివి ఉన్న ఈ ట్రైలర్ మొదలైన దగ్గర నుంచి చివరి వరకు మరో కొత్త ప్రపంచాన్ని హైలెట్ చేసింది. "నాన్న ఎందుకు ఇక్కడే మాయమయ్యాడు?" అనే ప్రశ్నతో మొదలై, ప్రతి షాట్ కూడా ఎమోషన్‌తో ఉండేలా జాగ్రత్త పడ్డట్లు తెలుస్తోంది. లేటెస్ట్ పై కాంట్రవర్సీ ముఖ్యంగా నేటివిటీ టచ్‌తోపాటు ఎమోషనల్ లేయర్స్ యాడ్ చేయడం వలన విజువల్స్ మరింత కనెక్ట్ అయ్యే అవకాశం ఉంది. ఇక అజినిష్ సాలిడ్ బీజీఎమ్ కూడా బాగానే హైలెట్ అయ్యింది. రిషబ్ శెట్టి లుక్, ప్రెజెన్స్ ఈసారి కూడా హైలైట్ అయ్యాయి. లోకల్ కల్చర్, దేవుడిపై నమ్మకం, సామాజిక అన్యాయం, తిరుగుబాటు అన్నీ కలిపి ఒకే ఫ్రేమ్‌లో చూపించారు. చివర్లో ఈశ్వరుడు ఉన్నాడు అంటూ చూపించిన షాట్ మాత్రం వైబ్ క్రియేట్ చేసేలా ఉంది. గతంలో కాంతారలో సాదాసీదా కథకు దైవికతను జోడించి వేరే స్థాయిలోకి తీసుకెళ్లిన రిషబ్ ఈసారి మరింత లోతుగా వెళ్ళాడని అనిపిస్తోంది. ప్రొడక్షన్ విల్యూస్ ఈ ట్రైలర్‌కి మరో లేయర్ జోడించాయి. హంబలే ఫిలింస్ ఖర్చుకు వెనకాడలేదని ప్రతి ఫ్రేమ్‌లో స్పష్టంగా కనిపిస్తోంది. అజనీష్ లోకనాథ్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కూడా విజువల్స్‌ని మరో లెవెల్‌కి తీసుకెళ్లింది. ఆర్ట్, కెమెరా వర్క్, లైటింగ్ అన్నీ కలిపి ఒక పెద్ద కాన్వాస్‌ను ఆవిష్కరించాయి. తెలుగులో ఈ సినిమాను గీత ఆర్ట్స్ రిలీజ్ చేస్తుండగా, నైజాంలో మైత్రి మూవీ మేకర్స్ డిస్ట్రిబ్యూషన్ బాధ్యతలు చేపట్టారు. సౌత్ మార్కెట్‌తో పాటు నార్త్ ఇండియా, ఓవర్సీస్‌లోనూ ఈ సినిమా సునామీలా దూసుకెళ్తుందని ట్రేడ్ టాక్ వినిపిస్తోంది. ట్రైలర్ ద్వారా సినిమాను గట్టిగానే హైలెట్ చేశారు.

# వెంకీ–గురూజీ డేట్ లాక్డ్!

సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ బ్లాక్ బస్టర్ అందుకున్నారు. ఆ సినిమాతో వెంకీ తన కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్ ను ఖాతాలో వేసుకున్నారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో వచ్చిన సక్సెస్‌ను జాగ్రత్తగా కాపాడుకోవాలని చూస్తున్న వెంకీ, ఈ నేపథ్యంలో తర్వాతి సినిమా విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. త్రివిక్రమ్ తో వెంకీ మూవీ అందులో భాగంగానే వెంకీ, తన తర్వాతి సినిమాను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో చేయడానికి ప్లాన్ చేసుకున్నారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలను ముగించుకున్న ఈ సినిమాపై మంచి అంచనాలే ఉన్నాయి. దానికి కారణాలు లేకపోలేదు. గతంలో వెంకీ, త్రివిక్రమ్ కలయికలో నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి లాంటి సినిమాలు వచ్చాయి.. లేటెస్ట్ పై కాంట్రవర్సీ సూపర్ హిట్ కాంబినేషన్ గా వెంకీ– త్రివిక్రమ్ కాంబో ఆ రెండు సినిమాలూ సూపర్‌హిట్లుగా నిలిచిన విషయం తెలిసిందే. అయితే త్రివిక్రమ్ ఆ సినిమాలకు వర్క్ చేసింది నిజమే కానీ అది డైరెక్టర్ గా కాదు. రైటర్ గా మాత్రమే. త్రివిక్రమ్ డైరెక్టర్ అయ్యాక మాత్రం ఇప్పటివరకు వెంకీతో కలిసి సినిమా చేసింది లేదు. మళ్లీ ఇన్నేళ్లకు వారి కాంబినేషన్ లో సినిమా రానుండటం, దానికి త్రివిక్రమ్ దర్శకత్వం వహించనుండటంతో ఈ ప్రాజెక్టుపై అందరికీ మంచి అంచనాలున్నాయి. వెంకీ77 లేటెస్ట్ అప్డేట్ ఏంటంటే.. వెంకీ కెరీర్లో 77వ సినిమాగా తెరకెక్కనున్న ఈ మూవీ గురించి ప్రస్తుతం ఓ అప్డేట్ వినిపిస్తోంది.

# ట్రైలర్ లీక్.. అసలు ప్లాన్ ఏంటీ?

: టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లీడ్ రోల్ నటించిన ఓజీ మూవీ ఇప్పుడు రిలీజ్ కు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ముంబై బ్యాక్ డ్రాప్ లో గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపొందుతున్న ఆ సినిమా.. సెప్టెంబర్ 25వ తేదీన విడుదల కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా రీసెంట్ గా మేకర్స్ ఓజీ కాన్సర్ట్ పేరుతో ఈవెంట్ ను నిర్వహించారు. హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఆ కార్యక్రమం జరగ్గా.. బీభత్సమైన వర్షం తీవ్రంగా దెబ్బేసింది. దీంతో ఫ్యాన్స్ నిరాశపడ్డారు. కానీ పవన్ మాత్రం తన స్పీచ్ అండ్ స్వాగ్ తో అదరగొట్టారు. అదే సమయంలో తన అభిమానుల కోసం ట్రైలర్ ప్లే చేయించారు. నిజానికి ఓజీ మూవీ ట్రైలర్.. ఆదివారం ఉదయమే విడుదల కావాల్సి ఉంది. లేటెస్ట్ పై కాంట్రవర్సీ కానీ మేకర్స్ రిలీజ్ చేయలేదు. ఈవెనింగ్ ఈవెంట్ లో విడుదల చేస్తారని అంతా అనుకున్నారు. కానీ అందుకు కూడా మేకర్స్ సిద్ధంగా లేరు. దీంతో ఏమైందని పవన్ కళ్యాణ్ వేదికపైనే ఆరా తీయగా.. డీఐ వర్క్ చేయాలని, స్పెషల్ ఎఫెక్ట్స్ ఇంకా కొన్ని పెండింగ్ లో ఉన్నాయని దర్శకుడు సుజీత్, మ్యూజిక్ డైరెక్టర్ తమన్ తెలిపారు. కానీ పవర్ స్టార్ మాత్రం కచ్చితంగా రిలీజ్ చేయాలని పట్టుబట్టి వేదికపై ప్లే చేశారు. అయితే ట్రైలర్ అదిరిపోయిందని చెప్పాలి. ఫ్యాన్స్ తోపాటు సినీ ప్రియులను విపరీతంగా ఆకట్టుకుంది. ముఖ్యంగా చివరి షాట్ అయితే ఓ రేంజ్ లో ఉంది. పవన్ కళ్యాణ్ ఎంట్రీ, ఆయన డైలాగ్స్ అందరినీ కంప్లీట్ గా ఫిదా చేసేశాయి. అయితే ట్రైలర్ ను మేకర్స్ ఇంకా అఫీషియల్ గా మాత్రం రిలీజ్ చేయలేదు. ఎప్పుడు చేస్తారో ఎలాంటి ప్రకటన కూడా ఇవ్వలేదు. కానీ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రైలర్ వీడియోస్ ఫుల్ గా ట్రెండ్ అవుతున్నాయి. నిన్నటి ఈవెంట్ లో ప్లే చేసినప్పుడు.. అనేక మంది తమ మొబైల్స్ లో రికార్డ్ చేసి నెట్టింట లీక్ చేశారు. దీంతో ట్రైలర్ కు సంబంధించిన వీడియోలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఫుల్ కిక్ ఇచ్చేలా ట్రైలర్ ఉందని చెబుతున్నారు. బ్లాక్ బస్టర్ ట్రైలర్ కట్ అని కొనియాడుతున్నారు. కంప్లీట్ వర్క్ కాకపోవడంతో కాస్త క్వాలిటీ మాత్రం తక్కువగా ఉందని చెప్పాలి. మరి మేకర్స్ హెచ్ డీ క్వాలిటీలో ట్రైలర్ ను సోషల్ మీడియాలో ఎప్పుడు రిలీజ్ చేస్తారో వేచి చూడాలి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**